www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 299 ISSUE : 299 | గురువారం, 26 మార్చి, 2026 TUESDAY, MARCH 26, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|

## భారత్.. పాక్‌లా దళారీ దేశం కాదు

• కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్



2లో..



## ఆ ఇళ్లను కొత్త వారికి ఇస్తాం

• గత ప్రభుత్వాలు ప్రారంభించి పెండింగ్‌లో ఉన్న పనుల పూర్తిపై ప్రభుత్వం దృష్టి
• ఇప్పటివరకు పంపిణీ చేయని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు త్వరలో లబ్ధిదారులకు అందజేత
• గృహ నిర్మాణ పనులపై శాసనసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన

2లో..

## భద్రాద్రి ఆలయానికి రూ.351 కోట్లు

• భారీగా నిధులు విడుదల చేసిన ప్రభుత్వం
• ఆలయాన్ని మరింత విస్తరించి మూడు దశల్లో అభివృద్ధి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 25:

ప్రముఖ పుణ్యక్షేత్రం భద్రాచలం రామాలయానికి ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. ఆలయాన్ని మరింత విస్తరించి మూడు దశల్లో అభివృద్ధి చేసేలా రూ.586 కోట్లతో మాస్టర్ ప్లాన్ ఇప్పటికే సిద్ధమైన విషయం తెలిసిందే. ఇందులో మొదటి దశలో చేపట్టనున్న పనుల కోసం రూ.351 కోట్లను బుధవారం ప్రభుత్వం విడుదలచేసింది. ఇందులో రూ.75 కోట్లతో గోదావరి ఘాట్ విస్తరణ, మౌలిక సదుపాయాల కల్పన పనులు చేపట్టనున్నారు. రూ.180 కోట్లతో ఆలయ కాంప్లెక్స్ విస్తరణ, అభివృద్ధి పనులు చేస్తారు. రూ.96 కోట్లతో రామాలయం పరిసరాల్లో అభివృద్ధి పనులు చేపడతారు. ఈ పనులు వెంటనే ప్రారంభించి వచ్చే ఏడాదికల్లా పూర్తి చేయనున్నారు. మిగతా రెండు విడతల పనులను రూ.235 కోట్లతో చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో ప్రభు త్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న భద్రాచలం టెంపుల్ టౌన్ ప్రాజెక్టు కూడా ఉంది. దీనిని 2027లో ప్రారం భించి 2029లో పూర్తిచేయనున్నారు. ఈ పనులన్నీ మిగతా 2లో..







## స్పీకర్‌కు హైకోర్టు నోటీసులు

• ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంలో బీఆర్ఎస్ పిటిషన్లపై వివరణ ఇవ్వాలంటూ ఆదేశాలు • పార్టీ మారారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేకూ • స్పీకర్ తీర్పును కొట్టేసి.. 9 మందిని అనర్హులుగా ప్రకటించాలని వాదన • పిటిషన్‌లో గూడెం మహిపాల్ రెడ్డిని మినహాయించిన బీఆర్ఎస్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 26:

ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపు అంశంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల పిటిషన్లపై వివరణ ఇవ్వాలంటూ శాసన సభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. అలాగే, పార్టీ మారారంటూ బీఆర్ఎస్ ఆరోపిస్తున్న తొమ్మిది మంది ఎమ్మెల్యేలకు కూడా నోటీసులిచ్చింది. బీఆర్ఎస్ టికెట్‌పై ఎమ్మెల్యేలుగా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని, ఆ ఎమ్మెల్యేలు పార్టీ మారలేదంటూ ఇటీవల స్పీకర్ ఇచ్చిన తీర్పును కొట్టేయాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పలువురు హైకోర్టును ఆశ్రయించారు. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, పోచారం మిగతా 2లో..

## అవమానాలు భరించలేకే.. రాజీనామా

• పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణలో కాంగ్రెస్ పాలన
• గతంలో చంద్రబాబు, కేసీఆర్‌లపై పోరాటం చేశా • ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డిపై పోరాటం చేస్తా
• మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి



జగిత్యాల, (వార్త వేదిక సూర్య)-మార్చి 26:

''కాంగ్రెస్‌లో అవమానాలు భరించలేక పార్టీకి రాజీనామా చేశా. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణలో కాంగ్రెస్ నడుస్తోంది. గతంలో చంద్రబాబు, కేసీఆర్‌లపై పోరాటం చేశా. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డిపై పోరాటం చేస్తా. మండలిలో బీఆర్ఎస్‌ను ఒంటరిగా ఎదుర్కొన్నా. మంత్రి పదవికి అనర్హుడినా..? గతంలో టీపీసీసీ అధ్యక్షుడి రేసులో ఉన్నా. ఇప్పుడు నియోజకవర్గంలో హక్కుల కోసం అడుక్కోవాల్సి వస్తోంది'' అని మాజీమంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జగిత్యాల జిల్లా కేంద్రంలో అనుచరులు, సన్నిహితులతో మిగతా 2లో..

## ఎవరో ఎందుకు..? సిద్దిపేటలో నాపై నువ్వే పోటీ చెయ్

### సిఎం రేవంత్‌కు హరీశ్‌రావు సవాల్




• జవాబులు చెప్పలేక సభలో ప్రశ్నలు రాకుండా ఎత్తుగడలు
• మీడియాతో ఇష్టాగోష్ఠిలో బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 26:

ఎవరో ఎందుకు? ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డే సిద్దిపేటలో తనపై పోటీకి రావాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు సూచించారు. సిద్దిపేటలో హరీశ్‌రావుపై గెలిచిన వ్యక్తిని మంత్రిని చేస్తామన్న రేవంత్ వ్యాఖ్యలపై ఆయన ఈ విధంగా స్పందించారు. రేవంత్‌రెడ్డి తలకిందులుగా తపస్సు చేసినా వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, సీఎం అయ్యేది కేసీఆరేనని ధీమా వ్యక్తం చేశారు. అసెంబ్లీలోని బీఆర్ఎస్ శాసనసభాపక్ష కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. నియోజకవర్గాల పునర్విభజనను స్వాగతిస్తున్నామని, అదే జరిగితే ఎక్కువ లబ్ధి చేకూరుతుందని తెలిపారు. మహిళా రిజర్వేషన్లకు తమ మద్దతు ఉంటుందని, గతంలోనూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించామని గుర్తు చేశారు. రాష్ట్రంలోని అన్ని వర్గాలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని దుయ్యబట్టారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మిగతా 2లో..

## ఏప్రిల్ 1నుంచి చికెన్ షాపులు బంద్

• పౌల్ట్రీ కంపెనీల విధానాలకు వ్యతిరేకంగా చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ నిర్ణయం



2లో..



## రేపు కవిత కొత్త పార్టీ ప్రకటన!

• 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో పార్టీ • ఉ.8గంటలకు మెట్టినింటి నుంచే పేరు ప్రకటిస్తారని సమాచారం
• మహిళలు, యువత, సామాజిక న్యాయం వంటి పలు అంశాలే ప్రధాన అజెండా?

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ పేరును ఈ నెల 27న ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. శ్రీరామ నవమి రోజున ఉదయం 8 గంటలకు తన మెట్టినింటి నుంచే పార్టీ పేరును ప్రకటిస్తారని సమాచారం. 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో ఏర్పాటు చేయనున్న తన పార్టీకి సంబంధించి కీలక అంశాలతోపాటు పార్టీ ఆవిర్భావ కార్యక్రమం ఎప్పుడన్నదీ ఆమె వెల్లడించనున్నట్లు జాగృతి వర్గాలు తెలిపాయి

2లో..

## పైప్ గ్యాస్‌కు మారండి

• లేకపోతే ఎల్పీజీ సరఫరా నిలిపివేత • దేశవ్యాప్తంగా గ్యాస్ సంక్షోభం నేపథ్యంలో కేంద్రం కీలక ఆదేశాలు



## ఆర్టీసీని విస్తరిస్తాం

• హైదరాబాద్‌తో పాటు గ్రామాలకు కనెక్టివిటీ పెంచుతాం • రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రకటన

2లో..

సంపుటి: 1 సంచిక: 299 వార్త వేదిక సూర్య || గురువారం, 26 మార్చి, 2026 ||

# ఆ ఇళ్లను కొత్త వారికి ఇస్తాం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 25:

శాసనసభ సమావేశాల్లో గృహ నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గత ప్రభుత్వాలు చేపట్టిన ఇళ్ల నిర్మాణాలపై సమీక్ష చేపట్టి, పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయడమే ప్రస్తుత ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం 'ఇందిరమ్మ ఇల్లు' పథకం ద్వారా భారీ స్థాయిలో ఇళ్ల నిర్మాణం చేపట్టిందని మంత్రి గుర్తుచేశారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో 21 లక్షల ఇళ్లు నిర్మించారని తెలిపారు. అనంతరం హైదరాబాద్‌లో బీఆర్ఎస్ ప్రభుత్వం లక్ష ఇళ్లకు అనుమతులు ఇచ్చిందని చెప్పారు. అయితే, ఆ ఇళ్లలో అనేక పనులు పూర్తి కాలేదని మంత్రి వెల్లడించారు. సుమారు 70 వేల ఇళ్లలో చిన్నపాటి పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని, మరో 26 వేల ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని తెలిపారు. ఈ అసంపూర్తి పనులను ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందని చెప్పారు. ఇక గత ప్రభుత్వం కేటాయించిన ఇళ్లలో 12 వేల ఇళ్లను ఇప్పటికీ లబ్ధిదారులు ఆక్యూపై చేయలేదని మంత్రి తెలిపారు. ఈ నేపథ్యంలో లబ్ధిదారులకు మూడు నెలల గడువు ఇచ్చి నోటీసులు జారీ చేయగా, అందులో 6 వేల మంది ఇళ్లను ఆక్యూపై చేసుకున్నారని చెప్పారు. మిగిలిన ఇళ్లను అర్హులైన కొత్త లబ్ధిదారులకు కేటాయిస్తామని స్పష్టం చేశారు. అలాగే, పూర్తి కాకుండా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎంత ఖర్చు అయినా పూర్తి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటివరకు ఎవరికీ కేటాయించని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా త్వరలో లబ్ధిదారులకు అందజేస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల అంశంపై అన్ని పార్టీల ప్రజాప్రతినిధులతో కలిసి త్వరలో హైదరాబాద్‌లో సమీక్ష సమావేశం నిర్వహిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు.

# మావోయిస్టు అగ్రనేత పాపారావు లొంగుబాటు

- తన బృందంతో కలిసి బుధవారం ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పుర్‌లో హోంమంత్రి విజయశర్మ ఎదుట లొంగుబాట
- 10 లక్షల నగదు, 8 ఏకే 47 తుపాకుల స్వాధీనం
- ఒడిశాలో మరో నేత సుక్రు లొంగుబాటు

చర్ల, (వార్త వేదిక సూర్య)-మార్చి 26:

మావోయిస్టు అగ్రనేత పాపారావు అలియాస్ సున్నం చంద్రయ్య తన బృందంతో కలిసి బుధవారం ఛత్తీస్‌గఢ్‌లోని జగదల్‌పుర్‌లో ఆ రాష్ట్ర హోంమంత్రి విజయశర్మ ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన 18 మంది బృందంలో ఏడుగురు మహిళలున్నారు. వారి నుంచి పోలీసులు 8 ఏకే 47 తుపాకులు, రూ.10 లక్షల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ.. బస్తర్‌లో మావోయిస్టు పార్టీ ఆఖరి ఊపిరి పీల్చుకుంటోందన్నారు. హింస ద్వారా మావోయిస్టులు సాధించేదేమీ లేదని, సమాజంలో మార్పులు తీసుకురావాలంటే జనజీవన స్రవంతిలోకి రావాలని అన్నారు. మార్చి 31 నాటికి మావోయిజం పూర్తిగా అంతమైపోతుందన్నారు. లొంగిపోయిన పాపారావు బృందానికి పోలీసులు రాజ్యాంగ ప్రతిని అందజేశారు. మరోవైపు ఒడిశాలోని కందమాల్ జిల్లాలో మావోయిస్టు పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు సుక్రు మరో నలుగురు బృంద సభ్యులతో కలిసి బుధవారం ఆ రాష్ట్ర డీజీపీ ఎదుట లొంగిపోయారు. 30 ఏళ్లుగా మావోయిస్టు పార్టీలో కీలకంగా వ్యవహరిస్తున్న సుక్రు తలపై సుమారు రూ.55 లక్షల రివార్డు ఉంది. కొద్దిరోజుల క్రితం లొంగిపోతానన్నందుకు సహచరుడు అన్వేషను హత్యచేసి అడవిలో పూడ్చిపెట్టిన ఘటనలో సుక్రు ప్రధాన నిందితుడు.

# స్పీకర్‌కు హైకోర్టు నోటీసులు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీనివ్‌సరెడ్డి, టీ ప్రకాశ్‌గౌడ్, కాలే యాదయ్య, తెల్లం వెంకట్‌రావు, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, అరికెపూడి గాంధీకి వ్యతిరేకంగా వేర్వేరుగా పిటిషన్లు దాఖలు చేశారు. ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, డాక్టర్ సంజయ్‌కుమార్‌కు వ్యతిరేకంగా దాఖలైన పిటిషన్లు గురువారం విచారణకు రానున్నాయి. మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని హైకోర్టును ఆశ్రయించిన బీఆర్ఎస్.., పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డిని మాత్రం వదిలేయడం గమనార్హం. కాగా, బీఆర్ఎస్ నేతలు దాఖలు చేసిన ఏడు పిటిషన్లపై చీఫ్ జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. బీఆర్ఎస్ తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు, న్యాయవాది సంతోష్‌కుమార్ వాదనలు వినిపించారు. పార్టీ మారిన ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పుకోవడం ప్రపంచమంతా చూసిందన్నారు. అన్ని రకాల ప్రసార మాధ్యమాల్లో అందుకు సంబంధించిన వార్తలు వచ్చాయని చెప్పారు. పార్టీ మారిన తర్వాత జరిగిన అన్ని ఎన్నికల్లో ఆ ఎమ్మెల్యేలు వ్యతిరేకంగా, కాంగ్రెస్కు అనుకూలంగా ప్రచారం చేశారని వివరించారు. ఎమ్మెల్యే దానం నాగేందర్ కాంగ్రెస్ పార్టీ బీఫారంపై సికింద్రాబాద్ నుంచి ఎంపీగా పోటీ చేశారన్నారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివ్‌సరెడ్డికి ప్రభుత్వ సలహాదారుగా క్యాబినెట్ ర్యాంకు ఇచ్చారని చెప్పారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అంశంలో బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించిందని, సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసిన తర్వాతే స్పీకర్ విచారణ పూర్తి చేశారని వెల్లడించారు. స్పీకర్ ఇచ్చిన తీర్పులకు సంబంధించిన కాపీలను కూడా తమకు ఇవ్వట్లేదని తెలిపారు. అలాగే, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు ప్రాతినిధ్యం వహించిన ఒక సీనియర్ న్యాయవాదిని స్పీకర్ తన సలహాదారుగా పెట్టుకున్నారన్నారు. ఆయన సలహా మేరకే స్పీకర్ వివక్షతో కూడిన తీర్పు ఇచ్చారని ఆరోపించారు. స్పీకర్ తీర్పు న్యాయసమీక్షకు నిలువజాలదని తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. వివరణ ఇవ్వాలని స్పీకర్‌కు, పార్టీ మారిన ఎమ్మెల్యేలకు నోటీసులు జారీ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు వ్యక్తిగత నోటీసులు అందజేయడానికి పిటిషనర్లకు అనుమతినిచ్చింది. తదుపరి విచారణను ఏప్రిల్ 16కు వాయిదా వేసింది. దానంనాగేందర్‌కు వ్యతిరేకంగా ఇప్పటికే బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌తో కలిపి అన్ని పిటిషన్లను విచారిస్తామని ధర్మాసనం తెలిపింది.

# ఎవరో ఎందుకు..? సిద్దిపేటలో నాపై నువ్వే పోటీ చెయ్

(మొదటి పేజీ తరువాయి)

మైనార్టీలకు తీరని అన్యాయం చేశారని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చాక ఏర్పాటు చేసిన 33బీసీ కార్పొరేషన్లకు రెండు బడ్జెట్లలో రూ.14,521కోట్లు కేటాయించారని, కానీ ఖర్చు చేసింది కేవలం రూ.305కోట్లేనని పేర్కొన్నారు. అత్యంత వెనుక బడిన బీసీ వర్గాలకు రూ.801కోట్లు కేటాయించగా... ఖర్చు చేసింది రూ.99 లక్షలని, అది కూడా జీతాలకు వెచ్చించారని తెలిపారు. కాంగ్రెస్ వచ్చాక భర్తీ చేశామని చెప్పుకొంటున్న వాటిలో 50,785 ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడం, పరీక్ష నిర్వహించడం, ఫలితాలు విడుదల చేయడం... బీఆర్ఎస్ హయాంలోనే జరిగిందన్నారు. కాంగ్రెస్ హయాంలో కొత్తగా నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేసిన పోస్టులు కేవలం 16,978మాత్రమేనని తెలిపారు. ఈ అంశాలపై తాము అడిగిన ప్రశ్నల ప్రస్తావన రాకుండా ఉండేందుకే ఇళ్ల నిర్మాణానికి సంబంధించిన ప్రశ్నపై గంటన్నర పాటు సభను నడిపించారని ఆరోపించారు. ఇటీవల 10 నిమిషాలపాటు టీ బ్రేక్ అని చెప్పి.. సీఎం బయటకు వెళ్లారన్న కారణంతో మూడున్నర గంటల పాటు సభను బ్రేక్‌లోనే ఉంచారని ధ్వజమెత్తారు. మొన్న భట్టి విక్రమార్క ప్రసంగం ఇంకా సిద్ధం చేసుకోలేదంటూ గంటపాటు వాయిదా వేశారన్నారు. పొత్తు పెట్టుకుంటే తప్పేంటి? అంటూ బీజేపీ ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డి చేసిన వ్యాఖ్యల గురించి విలేకరులు ప్రస్తావించగా.. అది ఆయన వ్యక్తిగత అభిప్రాయమని స్పష్టం చేశారు. కాగా, అసెంబ్లీలో హరీశ్ మాట్లాడుతూ వచ్చే ఖరీఫ్ నుంచైనా రాష్ట్రంలో పంటల బీమా పథకాన్ని అమలుచేయాలని కోరారు. గత రెండేళ్లలో పంటలు నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ మంజూరుచేయలేదని, ఎకరాకు రూ.10 వేల చొప్పున బాధిత రైతులకు చెల్లించాలని కోరారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. రెండేళ్లుగా జలాశయాల్లో చేప, రొయ్య పిల్లలను వదలడం లేదని, ప్రభుత్వం రూ.120 కోట్లు కేటాయిస్తే... మత్స్యకారులకు రూ.3వేల కోట్ల మేర ఆదాయం వచ్చే అవకాశం ఉందన్నారు.

# పైప్ గ్యాస్‌కు మారండి..

న్యూఢిల్లీ: దేశవ్యాప్తంగా గ్యాస్ సంక్షోభం నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేసింది. అందులోబాటులో ఉన్న పైప్ గ్యాస్ విధానానికి మారాలని వినియోగదారులకు సూచించింది. లేనిపక్షంలో ఎల్పీజీ సరఫరా నిలిపివేసే అవకాశం ఉన్నట్లు హెచ్చరించింది. దీని కోసం మూడు నెలలు గడువు ఇచ్చింది. మార్చి 24న కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వ శాఖ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసింది. ఎల్పీజీ నుంచి పీఎన్జీకి మార్పు ఐచ్ఛికం కాదని, తప్పని సరి అని స్పష్టం చేసింది. కాగా, ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం పైపుల ద్వారా సహజ వాయువు (పీఎన్జీ) అందుబాటులో ఉన్నట్లు సంబంధిత అధీకృత సంస్థ ఎల్పీజీ వినియోగదారులకు సమాచారం ఇస్తుంది. ఆ సమాచారం అందిన తేదీ నుంచి మూడు నెలలోపు తప్పని సరిగా పీఎన్జీకి మారాల్సి ఉంటుంది. లేనిపక్షంలో ఆ ఇంటికి ఎల్పీజీ సరఫరా నిలిపేస్తారు. అయితే పీఎన్జీ కనెక్షన్ అందించడం సాంకేతికంగా అసాధ్యమైతేనే ఎల్పీజీ సరఫరా కొనసాగుతుంది. దీని కోసం పీఎన్జీ సరఫరా సంస్థ జారీ చేసే నిరభ్యంతర ధృవీకరణ పత్రాన్ని సమర్పించాల్సి ఉన్నది. మరోవైపు గ్యాస్ పైప్‌లైన్‌ల ఏర్పాటు వేగవంతం, నిర్దిష్ట కాలపరిమితిలోగా అనుమతులు మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పీఎన్జీ కనెక్షన్‌ను 48 గంటలలోపు అందించాలని, దరఖాస్తులను తిరస్కరించడానికి వీలు లేదని ఆయా ఏజెన్సీలకు ఆదేశాలు జారీ చేసింది. నిత్యావసర వస్తువుల చట్టం కింద ఈ మేరకు కొత్త నిబంధనలను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది.

# గ్రామాలలో త్రాగునీటి సమస్య లేకుండా చూడాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

సూర్యాపేట బ్యూరో, (వార్తా వేదిక సూర్య) -మార్చి 25




రానున్న వేసవి కాలంలో గ్రామాలలో నీటి ఎద్దడి సమస్య రాకుండా చూడాలని సంబందిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. బుదవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వేసవి కాలంలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా నివారణ చర్యలపై డిఆర్డిఓ, డిపిఓ, మిషన్ భగీరథ, ఆర్ డబ్ల్యూ ఎస్, మండల ప్రజా పరిషత్ అధికారులు, మునిసిపల్ కమీషనర్ లతో వేబెక్స్ కాన్ఫరెన్స్ సమావేశం. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత సంవత్సరం గ్రామాలలో నీటి సమస్య లేకుండా అధికారులు కష్టపడి పని చేశారని అదే విదంగా ఈ సంవత్సరం కూడా వేసవిలో గ్రామాలలో నీటి సమస్య తలెత్తకుండా ప్రతి ఇంటికి సక్రమంగా నీటి సరఫరా అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలో ఉన్న 09 వాటర్ ట్రీట్మెంట్ ప్లాంట్ ల నుండి 818 అవాసాలకు నీటి సరఫరా చేయడం జరుగుతుందని మిషన్ భగిరథ అధికారుల నివేదికల ప్రకారం గ్రీన్, ఎల్లో, ఆరెంజ్, రెడ్ కేటగిరీలుగా విభజించి నీటి సరఫరా చేయడం జరుగుతుందని గ్రీన్ కేటగిరీలో రోజుకు ఒక్కో మనిషికి 100 లీటర్లు చొప్పున 692 అవాసాలకు, ఆరెంజ్ కేటగిరీలో రోజుకు 80 లీటర్ల చొప్పున 107 అవాసాలకు, ఎల్లో కేటగిరీలో రోజుకు 21 నుండి 55 లీటర్ల చొప్పున 11 అవాసాలకు, రెడ్ కేటగిరీ కింద 08 అవాసాలు ఉన్నాయని తెలిపారు. ఆరెంజ్, ఎల్లో, రెడ్ కేటగిరీలో ఉన్న అవాసాలను గ్రీన్ కేటగిరీలోకి మార్చేందుకు రూరల్ వాటర్ సప్లయ్, మిషన్ గ్రిడ్ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. ఆరెంజ్, ఎల్లో, రెడ్ కేటగిరీలో ఉన్నా ఆవాసాల జాబితాను అన్నీ మండలాలకు పంపించి నీటి సమస్య తలెత్తకుండా ప్రత్యమ్నాయ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా ప్రతినిదులతో సమన్వయం చేసుకుంటూ మంచినీటి సరఫరా సజావుగా జరిగేలా సంబందిత శాఖ అధికారులు మండల, గ్రామాల వారీగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలన్నారు. శనివారం వరకు అన్నీ మండలాలలో 2026 – 27 సంబందించిన సమ్మర్ యాక్షన్ ప్లాన్ తో పాటు ప్రత్యమ్నాయ చర్యలపై ప్రణాళికలు సిద్దంగా ఉండాలన్నారు. పంపులు, పైప్ లైన్ లీకేజీలు, ఓహెచ్ ఆర్ లలో లీకేజీలను గుర్తించడం జరిగిందని అధికారులు ప్రయారిటీ కింద మోటర్ల రిపేర్లు, హ్యాండ్ పంపుల రిపేర్లు చేయించాలని, గ్రామ పంచాయితీ ట్రాక్టర్లు, ట్యాంకర్లు పని చేయాలని, ఒకవేళ ఎక్కడైనా సరఫరా సమస్య తలెత్తినప్పుడు గ్రామ పంచాయితీ ట్యాంకర్ల ద్వారా మంచి నీటి సరఫరా చూసుకోవాలని తెలిపారు. ఎక్కడైతే రిపేర్లకు సంబందించిన ఇబ్బందులు తలెత్తితే వెంటనే ఉన్నతధికారుల దృష్టికి తీసుకు వస్తే వెంటనే నిధులను మంజూరు చేయడం జరుగుతుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయితీ స్థాయిలో క్లోరినైజేషన్ కోసం బ్లీచింగ్ పౌడర్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ప్రతి గ్రామ పంచాయితీకి మంచినీటి సహాయకుడిని నియమించి వారికి శిక్షణ ఇవ్వడం జరిగిందని వారు అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఎట్టి పరిస్తితిలో ఒక్కరోజు కూడా గ్రామాలకు మంచినీటి సరఫరా ఆగేది లేదని ఇందుకోసం అధికారులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా పరిషత్ సీఈవో శిరీష, డిపిఓ యాదగిరి, మిషన్ భగీరథ ఈఈ కరుణాకర్ రెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీనివాసరావు, సూర్యాపేట మున్సిపల్ కమిషనర్ హనుమంత్ రెడ్డి ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అవమానాలు భరించలేకే.. రాజీనామా

ప్రత్యేక సమావేశం నిర్వహించిన జీవన్‌రెడ్డి కాంగ్రెస్‌కు రాజీనామా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్న సంతోషం కూడా లేకుండా చేశారన్నారు. 20 నెలలుగా పార్టీలో మానసిక వేదనకు గురయ్యానని ఆవేదన వ్యక్తం చేశారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేకు రాజీనామా లేఖను పంపుతున్నట్లు వెల్లడించారు. కాంగ్రెస్ కార్యకర్తల శ్రమతోనే రేవంత్‌రెడ్డికి ముఖ్యమంత్రి అవకాశం వచ్చిందన్నారు. తాను రేవంత్ రెడ్డి అడుగులకు మడుగులు ఒత్తే వాడిని కాదని చెప్పారు. బతుకు దెరువు కోసం వచ్చిన పోచారం శ్రీనివాస్‌రెడ్డికి సలహాదారు పదవి ఇస్తారా అని ప్రశ్నించారు. అసలు ఎవరీ వేం నరేందర్ రెడ్డి..? సీనియర్ నేత చిన్నారెడ్డిని ఆత్మహత్య చేసుకునే స్థాయికి తీసుకెళ్లారన్నారు. నిజానికి తాను టీపీసీసీ చీఫ్ కావాల్సింది.. కానీ రేవంత్‌రెడ్డి కుటిల రాజకీయాలు చేసి సోనియా నిర్ణయాన్ని వెనక్కి తీసుకునేలా చక్రం తిప్పారని ఆరోపించారు. తన అనుచరుడు గంగారెడ్డి హత్యకు గురైనప్పుడు రేవంత్‌రెడ్డి కనీసం ఫోన్ చేసి పరామర్శించలేదని ఆవేదన చెందారు. తాను కాంగ్రెస్‌లో ఉండవద్దని రేవంత్‌రెడ్డి ఇదంతా చేస్తున్నారన్నారు. దానం నాగేందర్‌ను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయించి, ఆ తర్వాత ఎంపీగా పోటీ చేయిస్తే సరిపోయేదని, అలా కాకుండా పార్టీ ప్రతిష్టను దిగజార్చారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ తనదని, అడ్డొస్తే తొక్కుతా అనే రీతిలో రేవంత్ రెడ్డి వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇకనైనా కాంగ్రెస్ కార్యకర్తల హక్కులను రక్షిస్తారని అనుకుంటున్నానని ఆయన అన్నారు. జీవన్‌రెడ్డికి మద్దతుగా జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 100 మంది నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ సభ్యత్వానికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

**జీవన్ రెడ్డి మనసు మార్చుకోవాలి: మల్లు రవి**

జీవన్ రెడ్డి మనసు మార్చుకోవాలని, పార్టీలోనే కొనసాగాలని టీపీసీసీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, ఎంపీ మల్లు రవి కోరారు. ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, మంత్రిగా సుధీర్ఘ అనుభవం ఉన్న జీవన్ రెడ్డి ప్రజాపాలనకు సహకరిస్తూ ప్రభుత్వానికి అండగా ఉంటే బాగుంటుందని బుధవారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు. జీవన్ రెడ్డి పార్టీని వీడడం అత్యంత బాధాకరమని తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలి

- రాజీయే రాజమార్గం
- కె.నరసింహ ఐపిఎస్ ఎస్పీ సూర్యాపేట జిల్లా

సూర్యాపేట బ్యూరో మార్చ్ 25 వార్తా వేదిక సూర్య

ఈ నెల 28న జరగనున్న జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా క్షేత్ర స్థాయి పోలీసు అధికారులతో ఎస్పీ నరసింహ ఐపిఎస్ తన కార్యాలయం నుండి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అధికారులకు సూచనలు, సలహాలు అందించారు. రాజి పడదగిన కేసులను గుర్తించి కేసుల్లో ఉన్న ఇరు వర్గాల వారికి అవగాహన కల్పించాలని, దీని సద్వినియోగం చేసుకుని ఎక్కువమొత్తంలో కేసులను పరిష్కరించాలని ఆదేశించారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ద్వారా త్వరితగతిన, ఇరువైపుల సమ్మతితో సమస్యలను పరిష్కరించుకునే అవకాశం అందుబాటులో ఉందని తెలిపారు. రాజీ చేసుకునే అవకాశమున్న వివిధ రకాల కేసులు క్రిమినల్ కంపౌండబుల్ కేసులు, సివిల్ తగాదాలు, ఆస్తి విభజన కేసులు, వైవాహిక జీవితం & కుటుంబ సమస్యలకు సంబంధించిన కేసులు, డ్రంకన్ డ్రైవ్, మోటారు వాహన చట్ట ఉల్లంఘనలు, చెక్ బౌన్స్ కేసులు, బ్యాంకు రికవరీ కేసులు, విద్యుత్ చౌర్యం తదితర కేసులు పరిష్కరించుకోవచ్చు అని వివరించారు. కక్షలు పెంచుకుని కోర్టుల చుట్టూ తిరుగుతూ సమయాన్ని వృథా చేసుకోవద్దని అన్నారు. న్యాయ శాఖ అందిస్తున్న ఈ అవకాశాన్ని ప్రజలందరూ వినియోగించుకోవాలని సూచించారు.





## రేపు కవిత కొత్త పార్టీ ప్రకటన!

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 25:

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త పార్టీ పేరును ఈ నెల 27న ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. శ్రీరామ నవమి రోజున (శుక్రవారం) ఉదయం 8 గంటలకు తన మెట్టినింటి నుంచే పార్టీ పేరును ప్రకటిస్తారని సమాచారం. 'తెలంగాణ ప్రజా జాగృతి' పేరుతో ఏర్పాటు చేయనున్న తన పార్టీకి సంబంధించి కీలక అంశాలతోపాటు పార్టీ ఆవిర్భావ కార్యక్రమం ఎప్పుడన్నదీ ఆమె వెల్లడించనున్నట్లు జాగృతి వర్గాలు తెలిపాయి. అలాగే ఆమె ఏ నియోజకవర్గం నుంచి పోటీ చేసేది కూడా ఈ సందర్భంగా ప్రకటించే అవకాశం ఉందని రాజకీయవర్గాల్లో ప్రచారం జరుగుతోంది. మహిళలు, యువత, సామాజిక న్యాయం వంటి అంశాలను ప్రధాన అజెండాగా తీసుకుని పార్టీ ముందుకు వెళ్లే అవకాశం ఉందని జాగృతి శ్రేణులు భావిస్తున్నాయి. కాగా ఉద్యమకారులు, వివిధ వర్గాల మేధావులను సంప్రదించడంతోపాటు జాగృతి నాయకులు, కార్యకర్తలు, మద్దతుదారులను కలుపుకొని కొత్త పార్టీకి అనుగుణంగా కవిత పటిష్టమైన కార్యాచరణ రూపొందిస్తున్నారు. పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని ఏప్రిల్‌లో నిర్వహించాలని, అది ఎప్పుడన్నదీ శుక్రవారం ఆమె ప్రకటిస్తారని తెలిసింది. పార్టీ ఆవిర్భావం సందర్భంగా భారీ సంఖ్యలో జాగృతి శ్రేణులతో కీలక సమావేశం ఏర్పాటు చేయాలని ఆమె భావిస్తున్నారు.

## పాక్‌లా దళారీ దేశం కాదు

న్యూఢిల్లీ: పాకిస్థాన్‌ను దళారీ దేశంగా కేంద్ర విదేశాంగ శాఖ మంత్రి ఎస్.జైశంకర్ అభివర్ణించారు. పాకిస్థాన్‌లాగా భారతదేశం ఎప్పుడూ మధ్యవర్తిత్వం నెరపే దేశం, దళారీ దేశం కాదని అన్నారు. పశ్చిమాసియాలో నెలకొన్ని ఉద్రిక్తతలపై కేంద్రం నిర్వహించిన అఖిల పక్ష సమావేశంలో జైశంకర్ ఈ వ్యాఖ్యలు చేసినట్టు సంబంధిత వర్గాలు తెలిపాయి. పశ్చిమాసియాలో యుద్ధానికి ముగింపు పలికేలా వాషింగ్టన్-టెహ్రాన్‌తో మధ్యవర్తిత్వం వహించేందుకు పాక్ ముందుకు రావడంపై అఖిలపక్ష సమావేశంలో ప్రస్తావనకు వచ్చినట్టు చెబుతున్నారు. దీనిపై జైశంకర్ స్పందిస్తూ, పాకిస్థాన్ దళారీ దేశమని అన్నారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాల్లో భారత్ దళారీ దేశంగా వ్యవహరించదని చెప్పారు. ఇరాన్, అమెరికా-ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారానికి చేరుకోవడంతో మధ్యవర్తిత్వం వహించడానికి పాక్ ఉత్సాహం కనబరుస్తోంది. చర్చలకు ఆతిథ్యం ఇచ్చేందుకు తాము సిద్ధమని పాక్ ప్రకటించింది. ఈ నేపథ్యంలో భారత్ ఎందుకు మౌనంగా ఉందని విపక్షాలు ప్రశ్నించినప్పుడు, భారత్‌కు ప్రత్యేక గౌరవం ఉందని, ఎన్నడూ దళారీ దేశంగా వ్యవహరించదని జైశంకర్ వ్యాఖ్యానించారు.

## ఏప్రిల్ 1 నుంచి చికెన్ షాపుల బంద్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 25:

పౌల్ట్రీ కంపెనీల విధానాలకు వ్యతిరేకంగా తెలంగాణలో చికెన్ వ్యాపారులు ఆందోళనకు దిగుతున్నారు. తక్కువ మార్జిన్ కారణంగా నష్టాలు ఎదుర్కొంటున్నామని పేర్కొంటూ, ఏప్రిల్ 1 నుంచి రాష్ట్రవ్యాప్తంగా చికెన్ షాపులను బంద్ చేయాలని నిర్ణయించారు. పౌల్ట్రీ కంపెనీలు ఇచ్చే మార్జిన్ సరిపోవడం లేదని వ్యాపారులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో వ్యాపారం నష్టాల్లోకి వెళ్లే పరిస్థితి ఏర్పడిందని చెబుతున్నారు. చికెన్ ధరలు పెరిగినా, మధ్యవర్తుల విధానాల వల్ల తాము లాభపడడం లేదని వ్యాపారులు అంటున్నారు. తమ సమస్యలను పౌల్ట్రీ కంపెనీలకు పలుమార్లు తెలియజేసినా, సరైన స్పందన రాలేదని ఆరోపించారు. ఈ నేపథ్యంలో తమ డిమాండ్లు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్తంగా నిరవధికంగా చికెన్ షాపులను మూసివేస్తామని హెచ్చరించారు. ఏప్రిల్ 1 నుంచి బంద్ ప్రారంభమవుతుందని ప్రకటించారు. చికెన్ షాపుల బంద్ వల్ల వినియోగదారులపై కూడా ప్రభావం పడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

## భద్రాద్రి ఆలయానికి 351 కోట్లు

(మొదటి పేజీ తరువాయి)

పూర్తయితే తిరుమల తరహాలో భద్రాచలం రామాలయం అభివృద్ధి చెందుతుందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఆలయ అభివృద్ధి పనులకు 351 కోట్లు కేటాయించడంపై రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆర్టీసీని విస్తరిస్తాం..

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 26:

తెలంగాణ ఆర్టీసీని మరింత విస్తరిస్తామని, హైదరాబాద్‌తో పాటు గ్రామాలకు కనెక్టివిటీని పెంచుతామని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీపై మూడు రోజుల పాటు సమీక్షలో భాగంగా తొలి రోజు, బుధవారం నల్లగొండ, మెదక్, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితోపాటు ఆ జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. కోదాడ, హుజూర్‌నగర్ బస్ స్టేషన్‌ల అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కోరారు. గుర్రంగూడలో నైట్ హాల్ట్ బస్సు సర్వీసును ఏర్పాటు చేయాలని, మిర్యాలగూడ, హాలియా, మైసంపల్లి మధ్య అదనపు బస్సులను నడపాలని ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి కోరారు. తుంగతుర్తికి ఆర్టీసీ బస్సు డిపోను మంజూరు చేయాలని, సూర్యాపేట, హనుమకొండ, యాదగిరిగుట్ట బస్సులు మోత్కూరు, తుంగతుర్తిలో ఆగేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే మందుల సామేలు అడిగారు. నారాయణఖేడ్, పెద్ద శంకరంపేట బస్‌స్టేషన్లను అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సంజీవ్‌రెడ్డి కోరారు. కుత్బుల్లాపూర్‌లోని జగద్గిరిగుట్టలో ఆర్టీసీ బస్సుల పార్కింగ్‌కు ఏర్పాటు చేయాలని, కుత్బుల్లాపూర్, దుండిగల్, గండిమైసమ్మ, బాచుపల్లి, నిజాంపేట్ రూట్‌లో అదనపు బస్సులు నడపాలని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అడిగారు. మల్కాజిగిరి నుంచి మచ్చ బొల్లారం-చార్మినార్, ఈసీఐఎల్, మౌలాలి, ఆర్టీసీ కాలనీ, సికింద్రాబాద్ రూట్లలో బస్సులు. జూబ్లీ బస్టాండ్‌ను మోడల్ బస్టాండ్‌గా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచించారు. కాగా, ప్రజాప్రతినిధులు లేవనెత్తిన అంశాలపై ఆర్టీసీ అధికారులు నివేదిక రూపొందిస్తారని, అనంతరం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు. గురువారం మహబూబ్‌నగర్, వరంగల్, నిజామాబాద్ జిల్లాల ప్రజాప్రతినిధులతో, శనివారం కరీంనగర్, ఆదిలాబాద్, ఖమ్మం జిల్లా ప్రజాప్రతినిధులతో ఇదే తరహా సమావేశాలు నిర్వహించనున్నారు.




# శ్రీ అయోధ్య నాథ్ మందిర శ్రీరామనవమి వేడుకలకు టీపీసీసీ నేత పార్వతల రాజేందర్ కి ఆహ్వానం

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 25 ( వార్త వేదిక సూర్య ) :**

భక్తి భావం ఉట్టిపడేలా శాస్త్రిపురంలోని శ్రీ అయోధ్య నాథ్ మందిరంలో మార్చి 27వ తేదీన నిర్వహించ తలపెట్టిన శ్రీరామనవమి వేడుకలు అత్యంత వైభవంగా జరగనున్నాయి. ఈ పవిత్ర కార్యక్రమానికి టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పార్వతల రాజేందర్ ని ముఖ్య అతిథిగా ఆలయ కమిటీ సభ్యులు సాదరంగా ఆహ్వానించారు. బుధవారం రాజేందర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆలయ ప్రతినిధులు, వేడుకల విశిష్టతను వివరించి అధికారికంగా ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శ్రీ సీతారాముల కళ్యాణోత్సవం మరియు ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో రాజేందర్ పాల్గొనడం తమకు ఎంతో సంతోషమని వ్యక్తం చేశారు. మార్చి 27న జరిగే ఈ వేడుకలకు భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి, స్వామివారి కృపాకటాక్షాలు పొందాలని ఆలయ కమిటీ కోరింది. రాజేందర్ రాకతో ఈ ఉత్సవాలకు మరింత శోభ చేకూరుతుందని సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.






## భక్తి మార్గం మనిషికి మానసిక ప్రశాంతతను అందిస్తుంది : ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 25 ( వార్త వేదిక సూర్య ) :**

శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ఇంద్రానగర్ దొడ్డిలో శ్రీ ఆంజనేయ దేవస్థాన విగ్రహ ప్రతిష్టాపన



మరియు ధ్వజస్తంభ ప్రతిష్టాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధార్మిక వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని, శాస్త్రోక్తంగా నిర్వహించిన ప్రతిష్టాపన పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు మరియు బండి గోపాల్ యాదవ్ ఎమ్మెల్యే ని శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, భక్తి మార్గం మనిషికి మానసిక ప్రశాంతతను అందిస్తుందని తెలిపారు. ఇంద్రానగర్ దొడ్డిలో ఇంత అద్భుతమైన దేవాలయ నిర్మాణం అభినందనీయమని కొనియాడుతూ, కాలనీ ప్రజలందరికీ శ్రీ ఆంజనేయ స్వామి ఆశీస్సులు కలగాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్లు, ఆలయ కమిటీ ప్రతినిధులు, భక్తులు మరియు కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## నేలకొరిగిన చెట్టును తొలగించినమాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్, మార్చి 25(వార్త వేదిక సూర్య)**

వెస్ట్ మారేడ్పల్లి లోని రోడ్డు పై ఓ చెట్టు నేలకొరిగింది. వెంటనే ఈ విషయం తెలుసుకున్న మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ అక్కడికి చేరుకొని డీఆర్ఎఫ్, ఎలక్ట్రికల్ టీమ్, సమన్వయం సిబ్బందితో కలసి సిబ్బంది తో కలిసి ఆ చెట్టును తొలగించారు. అక్కడ నుంచి వెళ్తున్న కానిస్టేబుల్ మణిరాజ్ మారేడ్పల్లి పీఎస్ని అభినందించారు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మాట్లాడుతూ...చెట్టు కూలిన సమయంలో ఎవరికి ప్రాణనష్టం జరగలేదని పేర్కొన్నారు. అదేవిధంగా పాత చెట్లను పరిశీలించి ముందస్తు చర్యలు తీసుకోవాలని జిహెచ్ఎంసి ఆర్టికల్చర్ అధికారులకు ఆదేశించారు. ఆమెతో పాటు స్థానిక నేతలు ఉన్నారు

## ప్రభుత్వ ఉద్యోగులు రాజ్యాంగ బద్ధంగా వ్యవహరించాలని బీఆర్ఎస్ నాయకుల హెచ్చరిక



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 25 ( వార్త వేదిక సూర్య ) :**

ప్రభుత్వ ఉద్యోగులు తటస్థంగా, రాజ్యాంగబద్ధంగా వ్యవహరించాలని బీఆర్ఎస్ పార్టీ స్థానిక నాయకులు డిమాండ్ చేశారు. మణికొండ, నెక్కనంపూర్ డివిజన్లలో నిర్వహించిన కార్యక్రమంలో అధికారులు పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు.

బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను వేగంగా తొలగిస్తూ, ఇతర పార్టీల ఫ్లెక్సీల విషయంలో అదే విధమైన చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. వీధి వ్యాపారులకు మద్దతు ఇచ్చిన నేపథ్యంలో ఒక వికలాంగుడి దుకాణాన్ని మాత్రమే కూల్చివేయడం అన్యాయమని పేర్కొన్నారు. పక్కనే ఉన్న ఇతర దుకాణాలను వదిలేయడం వివక్షకు నిదర్శనమని తెలిపారు. ఇటీవల అమృత్ పథకం కింద నెక్కనంపూర్లో నిర్వహించిన కార్యక్రమంలో అధికారిక ప్రోటోకాల్ను పాటించలేదని, ప్రజాప్రతినిధులు గైర్హాజరైనప్పటికీ అధికారిక హోదా లేని నాయకులకు ప్రాధాన్యం ఇచ్చారని ఆరోపించారు. ప్రభుత్వ ఉద్యోగులు ఏ రాజకీయ పార్టీకైనా అనుకూలంగా వ్యవహరించడం రాజ్యాంగానికి విరుద్ధమని, రాజకీయాల్లో పాల్గొనాలనుకుంటే పదవులను విడిచిపెట్టాలని సూచించారు. పక్షపాత ధోరణి కొనసాగితే ప్రజాస్వామ్య పద్ధతుల్లో నిరసనలు చేపడతామని బీఆర్ఎస్

# పిల్లల ప్రాణాలతో చెలగాటం

## కాటెదాన్‌లో భారీ కల్తి కేకుల తయారీ కేంద్రం బట్టబయలు!





**మైలర్ దేవ్ పల్లి, మర్చి 25 ( వార్త వేదిక సూర్య ) :**

చిన్నారులు ఎంతో ఇష్టంగా తినే డోనట్స్, కేకుల పేరుతో విషాన్ని వడ్డిస్తున్న ఒక ముఠా గుట్టును రాజేంద్రనగర్ జోన్ పోలీసులు రట్టు చేశారు. కాటెదాన్ పారిశ్రామిక ప్రాంతంలో నిబంధనలకు విరుద్ధంగా, అత్యంత అపరిశుభ్ర వాతావరణంలో సాగుతున్న కల్తి ఆహార తయారీ కేంద్రాన్ని పోలీసులు సీజ్ చేశారు.

మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్ర సొసైటీ (సర్వే నెం. 234) లో ఉన్న 'మధురై మీనాక్షి ఫుడ్ కంపెనీ'లో కల్తి జరుగుతోందని పోలీసులకు నమ్మదగిన సమాచారం అందింది. దీనిపై స్పందించిన పోలీసులు నిన్న ఇద్దరు పంచులతో కలిసి ఆకస్మిక దాడి నిర్వహించారు. అక్కడ



జరుగుతున్న తయారీ విధానాన్ని చూసి అధికారులు షాక్‌కు గురయ్యారు.

ఎక్కువ లాభాల కోసం నిందితులు బయట పారేసే కుళ్ళిపోయిన, పగిలిపోయిన కోడిగుడ్లను సేకరించి తెస్తున్నారు. వాటికి సోడియం బెంజోమేట్, సోర్బిక్ యాసిడ్, కాల్షియం ప్రోపియోనేట్ వంటి ఘాటైన రసాయనాలను కలిపి, దుర్వాసన రాకుండా సింథటిక్ ఫ్లేవర్లను వాడుతున్నారు. ఎటువంటి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా, ఈ కల్తి మిశ్రమంతో డోనట్స్, కేకులు తయారు చేసి మార్కెట్లోకి సరఫరా చేస్తున్నారు. ఈ ఘటనలో కంపెనీ సూపర్‌వైజర్ అఫ్రిది అన్సారీ (22), మేనేజర్ యాసిన్ (32)తో పాటు కత్రేషన్ అనే వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నిందితులపై మైలార్‌దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌లో కేసు (సి ఆర్. నెం. 268/2026) నమోదు చేసినట్లు రాజేంద్రనగర్ జోన్ డిసిపి తెలిపారు. ప్రజల ఆరోగ్యంతో ఆడుకునే ఇలాంటి కల్తి రాయుళ్లపై కఠినమైన పీడీ యాక్ట్ కింద చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. తల్లిదండ్రులు కూడా బయట దొరికే తినుబండారాల విషయంలో జాగ్రత్తగా ఉండాలని సూచించారు.

# అల్లం వెల్లుల్లి పేస్ట్ పేరిట 'కెమికల్' విషం!



### 70 క్వింటాళ్ల కల్తీ పేస్ట్ స్వాధీనం.. ముగ్గురు సోదరుల అరెస్ట్

### హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసుల భారీ దాడులు।

### నిందితుల నుంచి ప్రమాదకర రసాయనాలు రికవరీ

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 25 ( వార్త వేదిక సూర్య ) :**

మీరు మార్కెట్లో తక్కువ ధరకు దొరుకుతుందని అల్లం వెల్లుల్లి పేస్ట్ కొంటున్నారా? అయితే జాగ్రత్త! అది మీ ఆరోగ్యాన్ని గుల్ల చేసే 'కెమికల్ మిశ్రమం' కావచ్చు. నగరంలో గుట్టుచప్పుడు కాకుండా సాగుతున్న భారీ కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ తయారీ కేంద్రాన్ని హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు రట్టు చేశారు. రాజేంద్రనగర్ ఎం.ఎం. పహాడీలోని 'డెక్కన్ ట్రేడర్స్' గోడౌన్లపై జరిపిన మెరుపు దాడుల్లో దిగ్భ్రాంతి కలిగించే నిజాలు వెలుగులోకి వచ్చాయి. లాభార్జనే ధ్యేయంగా నిందితులు అనుసరిస్తున్న తయారీ విధానం చూసి పోలీసులే అవాక్కయ్యారు. అసలైన అల్లం, వెల్లుల్లికి బదులుగా కేవలం వెల్లుల్లి పొట్టును ప్రధానంగా వాడుతున్నారు. ఆ మిశ్రమానికి ఘాటు రావడానికి, ఎక్కువ కాలం నిల్వ ఉండటానికి ప్రమాదకరమైన శాంటిక్ యాసిడ్, ఎసిటిక్ యాసిడ్ వంటి రసాయనాలను కలిపేస్తున్నారు. ఆకర్షణీయమైన రంగు కోసం సింథటిక్ ఫుడ్ కలర్లను జోడిస్తున్నారు.

దాడులు జరిగిన సమయంలో తయారీ కేంద్రం అత్యంత అపరిశుభ్రంగా ఉంది. దుమ్ము ధూళి, ఈగలు ముసురుతున్న వాతావరణంలో ఎటువంటి అనుమతులు లేకుండా ఈ కల్తీ దందా సాగుతోంది. ఇలా తయారైన విషపూరితమైన పేస్ట్‌ను ప్లాస్టిక్ డబ్బాల్లో నింపి నగరం నలుమూలల ఉన్న కిరాణా షాపులకు, ఫంక్షన్ల ఆర్డర్లు తీసుకునే క్యాటరింగ్ సర్వీసులకు తక్కువ ధరకు సరఫరా చేస్తున్నారు. ఈ వ్యవహారంలో ప్రధాన సూత్రధారులైన ముగ్గురు అన్నదమ్ములను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

# సైబర్ నేరాల పై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎస్సై అజ్మీరా రమేష్

**దేవరకొండ మార్చి 25 ( వార్తా వేదిక సూర్య )ం-**


సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర రమేష్ అన్నారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి పట్టణంలో బుధవారం ప్రజలకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ప్రస్తుతం సైబర్ నేరగాళు ఆధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి స్మార్ట్ ఫోన్ లకు లింకులు పంపుతున్నారని వాటిని ఓపెన్ చేస్తే నష్టపోతారని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో నేరస్తులకు ఓటీపీ చెప్పకూడదని సూచించారు. ద్విచక్ర వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, బండి నడిపేటప్పుడు ఫోన్ వాడకూడదని అన్నారు. యుక్త వయసులో ఉన్న పిల్లలు స్మార్ట్ ఫోన్ వాడేటప్పుడు తగు జాగ్రత్తలు సూచనలు పాటించాలన్నారు. పిల్లలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ హద్దు మీరితే మందలించాలని సూచించారు. స్మార్ట్ ఫోన్ తో ఉపయోగం కంటే అనార్థాలే పెరిగాయని మనుషుల మధ్య ప్రేమానురాగాలు తగ్గాయన్నారు. బాల్య వివాహాలు చేయకూడదని, బాల్య వివాహాల వలన అనర్థాలు జరుగుతాయని సూచించారు. నిత్యం కొండమల్లేపల్లి మండల పరిధిలో ప్రజలకు, యువతకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నా కొంతమంది ప్రజలలో మార్పు రావడంలేదని ఆవేదన




వ్యక్తం చేశారు. అనర్థాలు జరిగాక బాధపడే కన్నా ముందు జాగ్రత్తగా సక్రమ మార్గంలో నడవడం ఉత్తమమని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో చిన్న అడిశర్లపల్లి సర్పంచ్ పందుల వెంకటయ్య, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, రాము,పాండు, పేర్వాల వెంకటయ్య, శోభన్, వెంకటయ్య,సురేష్ తదితరులు పాల్గొన్నారు

సంపుటి 1 సంచిక 299 వార్త వేదిక సూర్య హైదరాబాద్ గురువారం, మార్చి 26, 2026

## కొండమల్లేపల్లి పశువుల సంత 2026-27 సంవత్సరానికి మూడు కోట్ల 80 లక్షల ఒక వెయ్యి రూపాయలు (3.80.01000) వేలం పాట కల్వకుర్తి భాస్కర్ రెడ్డి దక్కించుకున్నారు.



దేవరకొండ మార్చి 25 ( వార్తా వేదిక సూర్య):-

గత పదేళ్ల పాలనలో ఉన్నవాళ్లు రాజకీయా ఒత్తిళ్లకు భయపడి సంవత్సరానికి కోటి 22 లక్షల ఆదాయం మాత్రమే కొండమల్లేపల్లి పశువుల సంతకు సరిపెట్టారు కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, పాలకవర్గం అధికారంలోకి వచ్చిన మూడు నెలల కాల వ్యవధిలోనే మొట్టమొదటిసారిగా తెలంగాణలో పశువుల సంత వేలం పాటలో మొదటి స్థానంలో నిలిపిన కొండమల్లేపల్లి పాలకవర్గం ఎన్ని ఒత్తిళ్లు వచ్చిన వాటన్నిటిని అధిగమిస్తూ పంచాయతీరాజ్ చట్టం నియమ నిబంధనలను అధిగమిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులను జారీ చేస్తూ తెలంగాణలోనే కొండమల్లేపల్లి పశువుల సంత వేలం పాటను నెంబర్ వన్ స్థానంలో తీసుకొచ్చిన కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు







## అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

### డివైఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి కండే యాదగిరి

నల్లగొండ బ్యూరో, మార్చి 25 (వార్తా వేదిక సూర్య )

అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని డివైఎఫ్ఐ మండల ప్రధాన కార్యదర్శి కండే యాదగిరి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం తెల్లవారుజామున పోలీసులు అరెస్ట్ చేయడం అత్యంత దౌర్భాగ్య పరిస్థితి అని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భారతదేశం అన్ని దేశాలలో కెల్లా అతిపెద్ద ప్రజాస్వామ్య దేశం అని. ప్రజాస్వామ్యంలో హక్కులను కాలరాస్తున్న మొట్టమొదటి రాష్ట్రం ఏదైనా ఉన్నది అని అంటే అది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్నారు. గత ఎన్నికల్లో నిరుద్యోగులకు, ఈ రాష్ట్ర యువతి, యువకులకు అనేక రకాల వాగ్దానాలు ఎన్నికల ముందు ఇచ్చినప్పటికీ. ఎన్నికల్లో గద్దెనెక్కిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు చేయడంలో చిత్తశుద్ధి లేదని విమర్శించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఏమైందని ప్రశ్నించారు ?? అదేవిధంగా జాబు కేలండర్ ప్రతి సంవత్సరం వేస్తానని చెప్పారు. కానీ ఇంతవరకు జాబ్ క్యాలెండర్ పరిస్థితి ఏంటని అడిగారు. ఉద్యోగాల విషయానికొస్తే కొన్ని పోస్టులు మాత్రమే వేసి, మా అంత గొప్ప ప్రభుత్వం లేదు. మేము అధికారంలోకి రాగానే ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చామని చెప్పి. చేతులు దులుపుకొని మళ్లీ ఉద్యోగాల ఊసే లేదని విమర్శించారు. ఈ విధంగానే ఉంటే గత టీఆర్ఎస్ కు నిరుద్యోగులు ఏ విధంగా బుద్ధి అయితే చెప్పారో. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ కు కూడా అదే గతి పడుతుందని తెలిపారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో ఆలోచన చేసి, అనేక రకాల ఉద్యోగాల నోటిఫికేషన్లు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## చలో హైదరాబాద్ ఐకెపి వివో ఏ ల నిరసన





దేవరకొండ మార్చి 25 ( వార్తా వేదిక సూర్య ):-

హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ (ధర్నా చౌక్) వద్ద తెలంగాణ ఐ.కె.పి. వి.ఓ.ఏ ( వి ఓఏ ) ఉద్యోగుల సంఘం (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమానికి దేవరకొండ వి.వో.ఏ.లు అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. దీనికి సంబంధించిన ప్రధాన డిమాండ్లు నిరసన వివరాలు మార్చి 25, 2026న జరిగిన ఈ 'చలో హైదరాబాద్' కార్యక్రమంలో వి.ఓ.ఏలు తమ చిరకాల కోరికలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ముఖ్యమైన డిమాండ్లు వేతన పెంపు అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా వి.ఓ.ఏల వేతనాన్ని రూ. 20,000/- కు పెంచాలి. బడ్జెట్ కేటాయింపు: ప్రస్తుత బడ్జెట్ సమావేశాల్లోనే వేతన పెంపునకు అవసరమైన నిధులను కేటాయించాలి.ఉద్యోగ భద్రత: వి.ఓ.ఏలను సెర్ప్ (రాజు-రా) ఉద్యోగులుగా గుర్తించి, వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి.నగదు రహిత వైద్యం వి.ఓ.ఏలకు వారి కుటుంబ సభ్యులకు హెల్త్ కార్డులు మంజూరు చేయాలి.బకాయిల చెల్లింపు గత 2 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న 'స్త్రీ నిధి' ఇన్సెంటివ్‌లను వెంటనే విడుదల చేయాలి.భీమా సౌకర్యం విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన వి.ఓ.ఏల కుటుంబాలకు కనీసం రూ. 10 లక్షల భీమా సౌకర్యం కల్పించాలి. నిరసనలోని ముఖ్యాంశాలు పని ఒత్తిడి స్మార్ట్ ఫోన్ల ద్వారా ఆన్‌లైన్ పనులు చేయమని ఒత్తిడి పెంచుతున్నారని, కానీ దానికి తగిన మౌలిక సదుపాయాలు (లాప్‌టాప్స్, ట్యాబ్స్) ప్రభుత్వం కల్పించడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రేడింగ్ విధానం గ్రేడింగ్‌తో సంబంధం లేకుండా అందరికీ సమాన వేతనం అందించాలని కోరారు. పాల్గొన్న వారు ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కమిటీ నాయకులు, వివిధ జిల్లాల (నల్గొండ, నిజామాబాద్, ఖమ్మం, కొత్తగూడెం మొదలైనవి) నుండి వచ్చిన వందలాది మంది వి.ఓ.ఏలు పాల్గొన్నారు. గమనిక ప్రభుత్వం తమ హామీలను నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరత లేదు



### వదంతులను నమ్మవద్దు: జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ టౌన్ మార్చి 25 /వార్త వేదిక సూర్య/

జిల్లాలో పెట్రోల్ మరియు డీజిల్ కొరత ఎక్కడా లేదని జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ బుధవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ప్రచారంలో ఉన్న అసత్య వదంతుల కారణంగా ప్రజలు అనవసర ఆందోళనకు గురవుతూ, ఒకేసారి పెద్ద సంఖ్యలో పెట్రోల్ బంకులకు వెళ్లి ఇంధనం నింపించుకునే ప్రయత్నం చేస్తున్నారని ఆయన తెలిపారు.

జిల్లాలోని అన్ని పెట్రోల్ బంకుల్లో సరిపడా ఇంధన నిల్వలు అందుబాటులో ఉన్నాయని, ఇంధన సరఫరా నిరంతరంగా కొనసాగుతున్నదని పేర్కొన్నారు. ఎటువంటి కొరత పరిస్థితి లేదని, ప్రజలు అవసరానికి మించి ఇంధనం నిల్వ చేసుకోవడానికి ప్రయత్నించవద్దని సూచించారు. అలా చేయడం వల్ల ఇతరులకు అసౌకర్యం కలగడంతో పాటు అనవసర గందరగోళ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉందని తెలిపారు.

సోషల్ మీడియాలో ప్రచారం అవుతున్న నిర్ధారించని సమాచారాన్ని నమ్మకూడదని, అలాంటి సమాచారాన్ని ఇతరులకు పంపించడం ద్వారా వదంతులు వ్యాప్తి చెందకుండా ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ప్రజలు తమ సాధారణ అవసరాల మేరకే ఇంధనం వినియోగించుకోవాలని, ఎలాంటి భయభ్రాంతులకు గురికావద్దని కోరారు.

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు పూర్తిస్థాయిలో అప్రమత్తంగా ఉన్నారని, వదంతులు వ్యాప్తి చేయడం లేదా ప్రజలను భయభ్రాంతులకు గురిచేసే చర్యలకు పాల్పడితే, సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



## ఇళ్లలో వాడే సిలిండర్ లను హోటళ్ల లో వాడటం నేరం

### జిల్లా పౌరసరఫరాల అధికారి తోట వెంకటేష్

### పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్

నల్లగొండ బ్యూరో, మార్చి 25 (వార్తా వేదిక సూర్య )

డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ల ను హోటళ్ల లో వాడితే చట్ట పరంగా శిక్షించడం తధ్యం అని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిప్యూటీ తాశిల్దార్ మాచన రఘునందన్ హెచ్చరించారు. బుధవారం నల్గొండ పట్టణం లో పలు హోటళ్ల లో ఆకస్మిక తనిఖీలు చేశారు. నల్గొండలోని కలెక్టరేట్ రోడ్డు మరి గూడెం రోడ్డు లోని రోడ్డులో ఉన్న హోటల్ల పై దాడులు నిర్వహించి 77 సిలిండర్లను స్వాధీనం చేసుకున్నారు..ఇళ్లలో వాడాల్సిన సిలిండర్లను హోటల్లో వాడటం నేరం అని స్పష్టం చేశారు. నల్గొండ లోని పలు ప్రాంతాల్లో వాణిజ్య అవసరాలకు వాడుతున్న డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను ఈ దాడుల్లో స్వాధీనం చేసుకున్నట్లు డి.టి రఘునందన్ వివరించారు. ఇకనైనా హోటళ్ల లో డొమెస్టిక్ సిలిండర్ ల ను వాడటం కు స్వస్తి పలకాలని సూచించారు. హోటళ్ల వారు కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ల ను మాత్రమే వాడాలనీ డిఎస్ఓ వెంకటేష్ అన్నారు.

## ఇందిరమ్మ రాజ్యం లో విద్యారంగ సమస్యలు పరిష్కారం కావా ?

### రాష్ట్ర వ్యాప్తంగా ఎస్ ఎఫ్ ఐ నాయకుల అక్రమ అరెస్టు లను ఖండించండి

### ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మంపాటి శంకర్


నల్లగొండ బ్యూరో, మార్చి 25 (వార్తా వేదిక సూర్య )

రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి తక్కువ నిధులు కేటాయించడాన్ని నిరసిస్తూ.బుధవారం చలో అసెంబ్లీ కార్యక్రమంలో భాగంగా విద్యా రంగా సమస్యలను ప్రభుత్వం దృష్టికి చేరవేసేందుకు శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులపై పోలీసుల దౌర్జన్యం, రాష్ట్ర ప్రభుత్వ వైఖరి నశించాలని తక్షణమే అరెస్టు చేసిన ఎస్ఎఫ్ఐ నాయకులను భేషరతుగా విడుదల చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ కేంద్ర కమిటీ సభ్యుడు ఖమ్మం పాటి శంకర్



డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో స్కాలర్ష్ షిప్ ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, పెండింగ్లో ఉన్న వసతి గృహాల విద్యార్థుల మెస్ బకాయిలు విడుదల చేయాలని విద్యారంగ సమస్యల పరిష్కారం లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విధానాలను ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్నదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర సంవత్సరాలు గడిచిన. విద్యారంగ సమస్యలు చెప్పుకుందాం అంటే తెలంగాణలో విద్యాశాఖ మంత్రిని నియమించలేని అసమర్ధత పాలన తెలంగాణ రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం అభివృద్ధి చేస్తామంటూనే. విద్యారంగానికి నిధులు తక్కువ కేటాయించి. తెలంగాణ రాష్ట్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ లతో విద్యా వ్యవస్థను అభివృద్ధి చేస్తామంటు అనడం విడ్డూరంగా ఉందని తెలిపారు. కన్నతల్లి కన్నంపెట్టలేనోడు పిన్నతల్లికి బంగారు గాజులు చేపిస్తాన్నట్టు ఉందన్నారు. నల్లగొండ జిల్లా వ్యాప్తంగా మిర్యాలగూడ, నాగార్జున సాగర్, దేవరకొండ, నియోజకవర్గాలలో ఉదయం నాలుగు గంటల నుంచి ఎస్ఎఫ్ఐ నాయకుల ఇండ్లకు వెళ్లి మరి అరెస్టు చేస్తున్నారంటే పాలక ప్రభుత్వం విద్యారంగం పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందో అర్థమవుతుందన్నారు.

ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి రాష్ట్ర బడ్జెట్ ను సవరించి విద్యారంగానికి 20 శాతం నిధులు కేటాయించాలని లేనిపక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వానికి పట్టిన గతే పడుతుందని ఆయన హెచ్చరించారు. విద్యార్థులతో పెట్టుకున్న ప్రభుత్వాలు బతికి బట్ట కట్ట లేదన్న చరిత్రను మర్చిపోవద్దు అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న విద్యారంగ సమస్యల పరిష్కారం చేసేంతవరకు భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ పోరాడుతుందని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసిన పోలీసులతో అక్రమ అరెస్టులు చేసిన. అక్రమ కేసులు బనాయించిన. మీ తాటాకు చప్పుల్ల కు విద్యార్థి ఉద్యమాల వేగుచుక్క అదరదు, బెదరదని అన్నారు. దమ్ముంటే రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగ సమస్యలను కూకటివేలతో పరిష్కరించాలని డిమాండ్ చేసారు.పోలీస్ ల అక్రమ అరెస్టు లను విద్యావంతులు, మేధావులు ఖండించాలని ఆయన కోరారు.



## చౌటుప్పల్, నారాయణపురం

# దళిత క్రైస్తవులపై సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలి

### కేవిపిఎస్ జిల్లా కమిటీ డిమాండ్



నల్లగొండ బ్యూరో, మార్చి 25 (వార్తా వేదిక సూర్య )

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా ఉండదని తాజాగా వెలువడిన సుప్రీంకోర్టు తీర్పును పునఃసమీక్షించాలని కేవిపిఎస్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం కేవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మీడియాతో మాట్లాడారు. ఈ తీర్పు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు. ముఖ్యంగా భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 15 మరియు ఆర్టికల్ 25లను ఈ తీర్పు ఉల్లంఘిస్తున్నదని పేర్కొన్నారు. ఆర్టికల్ 15 ప్రకారం మతం, కులం ఆధారంగా వివక్ష చూపరాదని, ఆర్టికల్ 25 ప్రతి పౌరుడికి తనకు నచ్చిన మతాన్ని అనుసరించే స్వేచ్ఛను హామీ ఇస్తుందని తెలిపారు. మత మార్పిడి చేసుకున్న కారణంగా వ్యక్తికి లభించే సామాజిక రక్షణలను తొలగించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని ఆయన స్పష్టం చేశారు. మత స్వేచ్ఛ ఆధ్యాత్మిక అంశమైతే, కులం ఒక సామాజిక సమస్య అని, ఈ రెండింటిని అనుసంధానం చేయడం సరైన పద్ధతి కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ తీర్పుపై పునర్విచారణ కోరుతూ సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అణగారిన వర్గాల హక్కులను కాపాడటం కేంద్ర ప్రభుత్వ బాధ్యత అని తెలిపారు. క్రైస్తవం, ఇస్లాం లేదా బౌద్ధం మతాలకు మారినప్పటికీ, షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు ఎదుర్కొనే కుల వివక్ష పూర్తిగా తగ్గిపోలేదని ఆయన గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన కారంచేడు, చుండూరు ఘటనలను ఉదాహరణగా చూపుతూ, మత మార్పిడి జరిగినా కుల ఆధారిత హింస కొనసాగుతూనే ఉ ందన్నారు. ఈ తీర్పు వల్ల క్రైస్తవం లేదా ఇస్లాం మతాలను అనుసరించే లక్షలాది అణగారిన ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశముందని చెప్పారు. ముఖ్యంగా ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద లభించే రక్షణలు అందకపోవడం వల్ల వారి భద్రతపై ప్రభావం పడే ప్రమాదం ఉందన్నారు. దళిత క్రైస్తవుల సమస్యపై అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన జస్టిస్ కె.జి. బాలకృష్ణన్ కమిటీ నివేదిక ఇంకా వెలువడకపోవడం సరికాదని, కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేస్తోందని విమర్శించారు. ఈ తీర్పు మత స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం వంటి రాజ్యాంగ విలువలపై ప్రభావం చూపుతుందని పేర్కొంటూ, అవసరమైతే న్యాయపరంగా సవాలు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# ఐకెపి వివోఏలకు కనీస వేతనం 20 వేలు ఇవ్వాలి



### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య

నల్లగొండ బ్యూరో, మార్చి 25 (వార్తా వేదిక సూర్య )

ఐకెపి వివో ఏ ఉద్యోగులకు కనీస వేతనం కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో ఇచ్చిన హామీ ప్రకారం 20 వేల రూపాయలు ఇవ్వాలని, అలాగే సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని,సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఐకెపి వివోఏ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు లో భాగంగా బుధవారం నల్గొండ నుండి చలో హైదరాబాద్ వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఐకెపి వివో ఏలకు కనీస వేతనం 20 వేల రూపాయలు ఇస్తామని హామీ ఇచ్చిందని. కానీ రెండు సంవత్సరాలైనా ఇచ్చిన హామీ నెరవేర్చలేదని. దీనితోపాటు సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని. అలాగే ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని. గుర్తింపు కార్డులు తక్షణమే ఇవ్వాలని. అలాగే శ్రీనిధి ఇన్సెంటివ్ చెల్లించాలని. దీనితోపాటు పని భారం తగ్గించాలని. అర్హులైన వివో ఏ లను సీసీలుగా ప్రమోట్ చేసి. గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోరుతూ, ప్రభుత్వం స్పందించి. తక్షణమే పరిష్కారం చేయాలని. బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లో చలో హైదరాబాద్ కార్యక్రమం కి విఓఏలు వెళ్లడం జరుగుతుందని అన్నా రు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ పోలే సత్య నారాయణ, విఓఏ ల మండల కమిటీ అధ్యక్షులు జిల్లపలి మంగ, కార్యదర్శి కాసర్ల సువర్ణ, కోశాధికారి జిల్లపల్లి సంతోష, సభ్యులు శైలజ, కవిత, పద్మ నర్మదా, అలివేలు, కృష్ణవేణి పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో తమ పిల్లలను చేర్పించి నాణ్యమైన విద్యను పొందాలి.



### - ఎంఈఓ మేక నాగయ్య

నల్గొండ టౌన్ మార్చ్ 25 /వార్త వేదిక సూర్య/

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను ఉచితంగా పొందాలని నకిరేకల్ ఎంఈఓ మేకా నాగయ్య తల్లిదండ్రులను కోరారు. ఈరోజు ఉదయం ప్రాథమిక ఉన్నత పాఠశాల చందంపల్లి ఆధ్వర్యంలో 2026 27 విద్యా సంవత్సరానికి గాను ముందస్తు అడ్మిషన్లను, బడిబాట ర్యాలీ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ మాచర్ల చంద్రకళ యాదగిరి గారితో కలిసి ప్రారంభించి మాట్లాడారు. గత సంవత్సరం పాఠశాల విద్యార్థులకు విద్యా ప్రమాణాలను పెంచడంతోపాటు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సైన్సు ప్రయోగాలు వంటి అనేక కార్యక్రమాలను పాఠశాలలో విజయవంతంగా నిర్వహించారని, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేశామని, విద్యార్థుల ప్రగతిని పరిశీలించి గ్రామంలో ఉన్న బడి ఈడు పిల్లలందరినీ మన ఊరి ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని సూచించారు. గ్రామ సర్పంచ్ మాచర్ల చంద్రకళ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు



కనుకుంట్ల నవీన్ రెడ్డి ఏఏపిసి చైర్మన్ గాధగోని సృజన వార్డు సభ్యులు కలిమెర వెంకటస్వామి, ఆకారపు శైలజ, ఉపాధ్యాయులు వేదాంతం ఆదిత్య, భూపతి అనిత, వెల్మకంటి శ్రీహరి, ఎస్ అమరలింగా చారి, సిహెచ్ వరలక్ష్మి, మహిళా సంఘం నాయకులు చిట్యాల రేణుక, రాజేశ్వరి, గ్రామ పెద్దలు, ఆర్ విజయ్, వంగూరి నరసింహ, జోగయ్య, పాలడుగు పరమేష్, పాలడుగు పరిమళ, మాధగోని కళ్యాణి, శ్రీను తల్లిదండ్రులు మరియు విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.



# యూత్ కాంగ్రెస్ ను బూత్ స్థాయిలో పటిష్టం చేయాలి

### కష్టపడి పనిచేసే వారికి జిల్లా కమిటీలో అవకాశం

### యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి

నల్గొండ టౌన్ మార్చ్ 25 /వార్త వేదిక సూర్య/

జిల్లావ్యాప్తంగా యూత్ కాంగ్రెస్ ను బూత్ స్థాయిలో పటిష్టం చేయాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి అన్నారు బుధవారం నల్గొండలోని శ్రీనగర్ కాలనీలో గల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో యూత్ కాంగ్రెస్ జిల్లా సమావేశం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ పటిష్టం కోసం పార్టీ రేణులందరూ కష్టపడి పని చేయాలని సూచించారు. యూత్ కాంగ్రెస్ లో పనిచేస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. సమర్థవంతంగా పనిచేసే యూత్ కాంగ్రెస్ నాయకులకు జిల్లా కమిటీలో, రానున్న జెడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికలలో అవకాశం లభిస్తుందని అన్నారు. యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొర్ర రామ్ సింగ్, రాష్ట్ర కార్యదర్శులు చంద్రిక, పాలడుగు నాగార్జున మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రజల మధ్యలో ఉంటూ సామాజిక సేవతోపాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులకు అందే విధంగా చూడాలన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నందున యూత్ కాంగ్రెస్ నాయకులకు కూడా వివిధ పదవులలో అవకాశం లభిస్తుందని అన్నారు యూత్ కాంగ్రెస్ అంటేనే బ్రాండ్ అని, ఇక్కడ సమర్థవంతంగా పనిచేసిన నాయకులకు కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం లభిస్తుందని తెలిపారు స్థానిక నాయకత్వంతో సమన్వయం చేసుకుంటూ యూత్ కాంగ్రెస్ పటిష్టత కోసం పనిచేయాలని కోరారు. గత 10 ఏండ్లు అధికారంలో ఉన్న టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని విస్మరించిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ లో పనిచేస్తూ కార్పోరేటర్ గా గెలుపొందిన మామిడి కార్తీక్, సర్పంచిగా గెలుపొందిన కొర్ర రామ్ సింగ్ నాయక్ లను ఈ సందర్భంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు, అసెంబ్లీ కన్వీనర్లు శ్రీకాంత్ గౌడ్, ఎండి అజార్, ఏనుగు రఘుమారెడ్డి,సాయి, భాను,మౌనిక,మల్ రెడ్డి భానుచందర్ రెడ్డి, కెవిఆర్ సతీష్,అబ్బన బోయిన రామకృష్ణ, బొడ్డుపల్లి రాజేష్, మంచి కంటి సిద్ధార్థ,రాము తదితరులు పాల్గొన్నారు



# టెండర్ దారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన పాత సామగ్రి వేలం పూర్తి

### - జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్

నల్గొండ టౌన్ మార్చ్ 25 /వార్తా వేదిక సూర్య/



జిల్లా పోలీస్ కార్యాలయంలోని మోటర్ ట్రాన్స్పోర్ట్ విభాగానికి చెందిన ఉపయోగించకుండా కాలం చెల్లిన పాత టైర్లు, బ్యాటరీలు, ఆయిల్ డ్రమ్స్, ఇనుప విడి భాగాలు మరియు ఇతర సామగ్రిపై బహిరంగ వేలం ప్రక్రియను టెండర్ దారుల సమక్షంలో పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు జిల్లా ఎస్.పి శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు.

జిల్లా ఎస్.పి గారు నియమించిన కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు ఉదయం జిల్లా పోలీస్ కార్యాలయ ప్రాంగణంలో వేలం ప్రక్రియను నిర్వహించడం జరిగింది. ఈ వేలం కార్యక్రమం పూర్తిగా నిబంధనలు, విధివిధానాలు పాటిస్తూ పారదర్శకంగా నిర్వహించబడినట్లు ఆయన వెల్లడించారు.

పోలీస్ శాఖకు సంబంధించిన పాత మరియు ఉపయోగించరాని సామగ్రిని సరైన విధంగా నిర్వాహణ చేయడం, ప్రభుత్వ ఆదాయాన్ని పెంపొందించడం మరియు శాఖలో శుభ్రత, సమర్థ నిర్వహణను కొనసాగించడం లక్ష్యంగా ఈ వేలం కార్యక్రమం చేపట్టినట్లు జిల్లా ఎస్.పి గారు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్.పి రమేష్, ఎస్.బి డి.ఎస్.పి మల్లారెడ్డి, మోటర్ ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ సూరప్ప నాయుడు, వెల్ఫేర్ ఆర్.ఐ సంతోష్, అడ్మిన్ సురేష్ మరియు ఇతర అధికారులు సమక్షంలో విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది.

# పెట్రోల్ బంకుల్లో బారులు

గట్టుప్పల.మార్చి 25.వార్త వేదిక సూర్య:



పశ్చిమసియా యుద్ధం నేపథ్యంలో పెట్రోల్ డీజిల్ ధరలు పెరుగుతాయని కొరత ఏర్పడుతోందనే ప్రచారంతో బుధవారం గట్టుప్పల మండల కేంద్రం లో పెట్రోలు బంకు వద్ద ద్విచక్ర వాహనదారులు పెట్రోల్ కోసం బారులు తీరారు.వాహనదారులు కొనుగోలు కు మించి కొందరు బాటిళ్లలో తీసుకెళ్లారు.బుధవారం రాత్రి ఒక బంకుల్లో పెట్రోల్ అయిపోవడం తో నో స్టాక్ బోర్డు పెట్టారు.మరో బంకులో పెట్రోల్ నిల్వ ఉందని సిబ్బంది తెలిపారు

సంపుటి 1 సంచిక 299 వార్త వేదిక సూర్య హైదరాబాద్ గురువారం, మార్చి 26, 2026



# జగన్ ను దూరం చేసుకోవడం కాంగ్రెస్ చేసిన పెద్ద తప్పు : జీవన రెడ్డి

### జగన్‌పై కాంగ్రెస్ వివక్ష చూపడం వల్లే పార్టీ కనుమరుగు

జగిత్యాల(వార్తా వేదిక సూర్య )

కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసిన జగిత్యాల మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి పేరును ఆయన ప్రస్తావించారు. వైఎస్ రాజశేఖరరెడ్డి మృతి తర్వాత జగన్ పట్ల కాంగ్రెస్ వివక్ష చూపిందని ఆరోపించారు. అందుకే కాంగ్రెస్ పార్టీ కనుమరుగైందని అన్నారు. రాష్ట్ర విభజన సమయంలో జగన్‌తో మాట్లాడి ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ఉండి ఉండేదని అన్నారు.

వైఎస్సార్ మరణం తర్వాత జగన్‌ను కాంగ్రెస్ పెద్దలు పట్టించుకోలేదని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో కనుచూపు మేరలో కూడా కాంగ్రెస్ పార్టీ లేదని ఎద్దేవా చేశారు. జగన్ పట్ల నాడు చూపిన వివక్ష ఫలితం కాంగ్రెస్ పార్టీ ఇప్పటికీ అనుభవిస్తోందని అన్నారు. ఆయనను దూరం చేసుకోవడం పార్టీకి ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర నష్టం కలిగించిందని అన్నారు. సీమాంధ్రలో పార్టీకి ఉనికి లేకుండా పోయిందని జీవన్ రెడ్డి అన్నారు.

# రేవంత్ రెడ్డికి దమ్ముంటే నాపై పోటీకి రావాలి... హరీశ్ రావు సవాల్

సిద్దిపేట(వార్తా వేదిక సూర్య )



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్ రావు విమర్శల వర్షం కురిపించారు. రేవంత్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని పగటి కలలు కంటున్నారని, ఆయన తల్లకిందులుగా తపస్సు చేసినా అది అసాధ్యమని ఎద్దేవా చేశారు. తమ పార్టీకి ఎప్పుడు, ఎలా గోల్ కొట్టాలో బాగా తెలుసని, సమయం వచ్చినప్పుడు బీఆర్ఎస్ సత్తా ఏంటో చూపిస్తామని అన్నారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే వేరే వాళ్లను పంపడం కాకుండా, నేరుగా సిద్దిపేటలో తనపై పోటీకి రావాలని బహిరంగ సవాల్ విసిరారు. వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయం ఖాయమని, కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలతో పాటు రైతులను కూడా దారుణంగా మోసం చేసిందని హరీశ్ రావు ధ్వజమెత్తారు. ఎన్నికల హామీలను అమలు చేయడంలో విఫలమైన రేవంత్ సర్కారుపై ఇప్పటికే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని ఆయన విశ్లేషించారు. ఇదే సమయంలో నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అంశాలపై స్పందిస్తూ, తాము ఈ మార్పులను స్వాగతిస్తున్నామని తెలిపారు. పునర్విభజన వల్ల భవిష్యత్తులో బీఆర్ఎస్ పార్టీకే రాజకీయంగా మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, కుటుంబ నియంత్రణను పక్కాగా పాటించినందుకు దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో, నిధుల్లో అన్యాయం జరగడంపై ఆయన తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.

మరోవైపు కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలోకి వస్తారనే ప్రచారంపై హరీశ్ రావు ఆసక్తికరంగా స్పందించారు. ఆయన వస్తారా లేదా అనేది ఇప్పుడే చెప్పడం కంటే, వేచి చూస్తేనే బాగుంటుందని వ్యాఖ్యానించారు.

# రేవంత్ రెడ్డి విధానాలపైనే తన పోరాటమన్న జీవన రెడ్డి ...

### 40 ఏళ్ల అనుబంధానికి స్వస్తి..

### రేవంత్ పై ధ్వజమెత్తుతూ కాంగ్రెస్ కు జీవన్ రెడ్డి రాజీనామా

జగిత్యాల(వార్తా వేదిక సూర్య )



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. జగిత్యాలలో కార్యకర్తల సమక్షంలో తన రాజీనామా లేఖను విడుదల చేసిన ఆయన, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పార్టీ హైకమాండ్ తీరుపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

గత 20 నెలలుగా పార్టీలో తీవ్రమైన మానసిక క్షోభకు గురవుతున్నానని, గౌరవం లేని చోట ఉండలేకే రాజీనామా నిర్ణయం తీసుకున్నానని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ విధానాలకు విరుద్ధంగా తెలంగాణలో ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. ముఖ్యంగా జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను పార్టీలోకి తీసుకోవడం, ఆయనకు ప్రాధాన్యత ఇవ్వడంపై జీవన్ రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

పదేళ్ల పాటు కష్టపడి పార్టీని అధికారంలోకి తెచ్చిన అసలైన కార్యకర్తలను పక్కన పెట్టి, ఇన్నాళ్లూ తమను ఇబ్బంది పెట్టిన వారికే పెద్దపీట వేస్తున్నారని ధ్వజమెత్తారు. తన వెన్నంటి ఉన్న కీలక నాయకుడు చనిపోతే సీఎం కనీసం పరామర్శించలేదని, రేవంత్ రెడ్డి తనకు అండగా నిలబడలేదని ఆరోపించారు. ఇకపై రేవంత్ రెడ్డి విధానాలపైనే తన పోరాటం ఉంటుందని ప్రకటించారు.

మరోవైపు, జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ కుమార్ గౌడ్ చివరి వరకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జీవన్ రెడ్డి తన నిర్ణయానికే కట్టుబడ్డారు. జగిత్యాల నియోజకవర్గంలో జీవన్ రెడ్డికి ఉన్న బలమైన కేడర్ ఇప్పుడు ఆయన వెంటే నడిచే అవకాశం ఉంది.

# ‘వందేమాతరం’ పాడటం తప్పనిసరి కాదు

### సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు

ఢిల్లీ, (వార్తా వేదిక సూర్య )



ప్రభుత్వ, అధికారిక కార్యక్రమాల్లో జాతీయ గేయం ‘వందేమాతరం’ పాడాలంటూ కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్‌ను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ సర్క్యులర్ కేవలం సలహా పూర్వకమైనదే తప్ప, తప్పనిసరి కాదని స్పష్టం చేసింది. అందులో ఎలాంటి శిక్షార్హమైన చర్యలు పేర్కొననందున, ఈ పిటిషన్‌పై విచారణ తొందరపాటు అవుతుందని అభిప్రాయపడింది. భారత ప్రధాన న్యాయమూర్తి (జజీ×) సూర్యకాంత్, జస్టిస్ జాయ్‌మాల్యా బాగ్చి, జస్టిస్ విపుల్ ఎం. పంచోలిలతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది. ఈ ఏడాది జనవరి 28న కేంద్రం జారీ చేసిన నోటిఫికేషన్ కేవలం సలహా మాత్రమేనని, దాన్ని పాటించకపోతే శిక్షలు ఉంటాయని ఎక్కడా చెప్పలేదని ధర్మాసనం పేర్కొంది. “ఒకవేళ శిక్షార్హమైన చర్యలు తీసుకుంటే లేదా దీన్ని తప్పనిసరి చేస్తే అప్పుడు విచారిస్తాం. ప్రస్తుతానికి ఇందులో అలాంటివేమీ లేవు” అని కోర్టు వ్యాఖ్యానించింది.

పిటిషనర్ తరఫున వాదనలు వినిపించిన సీనియర్ న్యాయవాది సంజయ్ హెగ్డే, సర్క్యులర్‌లో శిక్షలు లేకపోయినా ఇది పరోక్ష ఒత్తిడికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. వందేమాతరం పాడటానికి లేదా గౌరవ సూచకంగా నిలబడటానికి నిరాకరించే వారు సామాజిక వివక్షను ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆయన వాదించారు. “దేశభక్తిని బలవంతంగా రుద్దలేరు. వ్యక్తిగత అంతరాత్మను కాపాడాల్సిన బాధ్యత రాజ్యాంగంపై ఉంది” అని ఆయన నివేదించారు.

అయితే, పిటిషనర్ వ్యక్తం చేస్తున్న ఆందోళనలు ప్రస్తుతానికి ఊహాజనితమేనని ధర్మాసనం అభిప్రాయపడింది. ఒకవేళ ఎవరిపైనైనా శిక్షార్హమైన చర్యలు తీసుకున్నా లేదా వివక్ష చూపినా, అప్పుడు మళ్లీ కోర్టును ఆశ్రయించవచ్చని సూచిస్తూ పిటిషన్‌ను కొట్టివేసింది. విద్యాసంస్థలు, బహిరంగ సభల్లో వందేమాతరం పాడాలని కేంద్రం సర్క్యులర్‌లో సూచించింది. ఇది కేవలం జాతీయ గేయంపై గౌరవాన్ని పెంపొందించడానికేనని, చట్టబద్ధంగా అమలు చేయాలనే ఉద్దేశం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. వందేమాతరం స్ఫూర్తి గురించి ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ లోక్‌సభలో ప్రస్తావించడం గమనార్హం. బంకించంద్ర చటోపాధ్యాయ 1875లో రచించిన ఈ గేయం, స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఏకతాటిపై నడిపించిందని కొనియాడారు. రవీంద్రనాథ్ ఠాగూర్ స్వరపరిచిన ఈ గీతాన్ని 1896లో కాంగ్రెస్ సమావేశంలో తొలిసారి ఆలపించారు. 1950లో అప్పటి రాష్ట్రపతి బాబూ రాజేంద్రప్రసాద్ దీనికి జాతీయ గేయం హోదా కల్పించారు.

# రాజకీయాలను పక్కనపెట్టి.. భట్టి విక్రమార్కతో కేటీఆర్ భేటీ



హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య )

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమను పట్టిపీడిస్తున్న సంక్షోభం నుంచి నేతన్నలను గట్టెక్కించేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చొరవ తీసుకున్నారు. ఈరోజు సచివాలయంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కలిసిన ఆయన, సిరిసిల్ల నియోజకవర్గంలోని పవర్ లూమ్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులను వివరించారు. రాజకీయాలకు అతీతంగా జరిగిన ఈ భేటీ అందరినీ ఆకట్టుకుంటోంది.

సిరిసిల్ల వస్త్ర పరిశ్రమపై ఉన్న సుమారు రూ. 38 కోట్ల విద్యుత్ బకాయిలు, పేరుకుపోయిన బ్యాక్ బిల్లింగ్, సర్ఛార్జ్‌లను తక్షణమే మాఫీ చేయాలని కేటీఆర్ ఈ సందర్భంగా డిప్యూటీ సీఎంను కోరారు. గత ప్రభుత్వ హయాంలో ఉన్న విధంగానే పరిశ్రమకు నిరంతర విద్యుత్ సబ్సిడీ ప్రయోజనాలు అందేలా చూడాలని, పాత బకాయిలతో సంబంధం లేకుండా నేతన్నలకు వెసులుబాటు కల్పించాలని విన్నవించారు. పరిశ్రమ సంక్షోభంలో ఉండటంతో నేతన్నలు మళ్ళీ ఆత్మహత్యల బాట పట్టే ప్రమాదం ఉందని, వారికి తక్షణమే భరోసా ఇవ్వాల్సిన అవసరం ఉందని కేటీఆర్ తెలిపారు.

కేటీఆర్ వివరించిన సమస్యలపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారు. నేతన్నల సంక్షేమం ప్రభుత్వ ప్రాధాన్యత అని, విద్యుత్ బకాయిల అంశాన్ని లోతుగా పరిశీలించి కార్మికులకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంక్షోభ నివారణకు అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు.

# హైదరాబాద్‌పై ఒక్క బాంబు పడితే చాలు

### అసెంబ్లీలో కూనంనేని సంచలన వ్యాఖ్యలు...

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య )



అభివృద్ధి అంతా హైదరాబాద్‌లోనే కేంద్రీకృతమైందని, దానిని అన్ని జిల్లా కేంద్రాలకు విస్తరించాలని సీపీఐ శాసనసభ్యుడు కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. “ఇప్పుడు యుద్ధాల కాలం నడుస్తోంది. ఎవరైనా హైదరాబాద్‌పై ఒక్క బాంబు వేస్తే నగరం మొత్తం నాశనమవుతుంది” అని ఆయన అసెంబ్లీలో సంచలన వ్యాఖ్యలు చేశారు. బడ్జెట్‌పై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు.

హైదరాబాద్‌లో ఐటీ రంగంపై ప్రభుత్వ నియంత్రణ లేకపోవడంతో కంపెనీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని కూనంనేని ఆరోపించారు. ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా పోయిందని, కంపెనీలు వారి రక్తం పీలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మరోవైపు, సింగరేణి, ఆర్టీసీలను ప్రైవేటుపరం చేసే ఆలోచన కనిపిస్తోందని అన్నారు. సింగరేణిలో బొగ్గు సేకరణ, ఆర్టీసీలో ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణను ప్రైవేటుకు అప్పగిస్తున్నారని విమర్శించారు.

గతంలో జలయజ్ఞం పేరుతో ప్రారంభమైన నీటిపారుదల ప్రాజెక్టులు పాలకులకు ఏటీఎంలుగా మారాయని కూనంనేని అన్నారు. రాష్ట్రంలోని ప్రాజెక్టులు పూర్తి కావాలంటే రూ. 2 లక్షల కోట్లు అవసరం కాగా, బడ్జెట్‌లో కేవలం రూ. 22,966 కోట్లు మాత్రమే కేటాయించారని గుర్తుచేశారు.

ఇదే చర్చలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు రైతులకు మేలు చేసేదని, దానిపై విమర్శలు చేయవద్దని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాలన్నీ ఆచరణ సాధ్యమేనని విశ్వాసం వ్యక్తం చేశారు.

# కేటీఆర్, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పాయల్ శంకర్ లంచ్ మీట్ ...

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య )

తెలంగాణ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ ఎమ్మెల్యేలు కలిసి భోజనం చేశారు. ఆ తర్వాత ముగ్గురు సరదాగా మాట్లాడుకున్నారు. మంగళవారం అసెంబ్లీలోని మెంబర్స్ లాంజ్‌లో ఈ ఆసక్తికర సన్నివేశం చోటుచేసుకుంది.

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కాంగ్రెస్ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి, బీజేపీ శాసనసభ్యుడు పాయల్ శంకర్ ఒకే టేబుల్‌పై భోజనం చేశారు. ఆ తర్వాత అక్కడే చాలాసేపు వారు మాట్లాడుకున్నారు. రెండు గంటలకు పైగా వారి మధ్య సంభాషణలు జరగడం గమనార్హం. మూడు పార్టీలకు చెందిన ముగ్గురు ఎమ్మెల్యేలు కలిసి సుదీర్ఘంగా మాట్లాడుకోవడం ఆసక్తిగా మారింది.

కాంగ్రెస్ మళ్లీ అధికారంలోకి రావాలంటే నాలాంటి వారి సేవలు అవసరం: కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

కాంగ్రెస్ పార్టీ మరోసారి అధికారంలోకి రావాలంటే తనలాంటి ఉద్యమకారుల సేవలు అవసరమని ఆ పార్టీ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. మంత్రి పదవి కోసం తాను పరితపించడం లేదని వ్యాఖ్యానించారు. తనకు మంత్రి పదవి ఇస్తానని పార్టీ అధిష్ఠానమే గతంలో హామీ ఇచ్చిందని వెల్లడించారు. దీనికి సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో తనకు తెలియదని చెప్పారు.

అసెంబ్లీ ప్రాంగణంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, తనకు మంత్రి పదవి ఇస్తే ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి మంచి పేరు వస్తుందని అన్నారు. తనకు ఏ పదవి లేకపోయినా, ప్రజల్లో తానంటే గౌరవం ఉంటుందని ఆయన పేర్కొన్నారు.

ఈరోజు కేటీఆర్‌తోనూ అసెంబ్లీ లాంజ్‌లో సాధారణ విషయాలనే మాట్లాడినట్లు తెలిపారు. 2018లో 12 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్‌లో చేర్చుకోవడం తప్పేనని కేటీఆర్‌కు చెప్పానని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తనకు ఎలాంటి ఇబ్బందిలేదని తెలిపారు. ముఖ్యమంత్రితో నిన్న ప్రత్యేకంగా భేటీ కాలేదని, ఎదురుపడితే మాట్లాడుకున్నామని స్పష్టతనిచ్చారు.

# హైదరాబాద్‌లో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరిన వాహనాలు...

హైదరాబాద్, (వార్తా వేదిక సూర్య )

హైదరాబాద్‌లో ఒక్కసారిగా పెట్రోల్, డీజిల్ కోసం జనం బారులు తీరారు. యుద్ధం కారణంగా ఇంధన కొరత ఏర్పడిందనే వదంతులు వేగంగా వ్యాపించడంతో నగరవాసులు ఆందోళనకు గురయ్యారు. దీంతో తమ వాహనాల్లో ఫుల్ ట్యాంక్ చేయించుకునేందుకు పెట్రోల్ బంకులకు పోటెత్తారు. ఫలితంగా నగరంలోని దాదాపు అన్ని బంకుల వద్ద కిలోమీటర్ల మేర క్యూలు ఏర్పడ్డాయి.

కూకట్‌పల్లి, అమీర్‌పేట, సికింద్రాబాద్, ఖైరతాబాద్, లక్డీకాపూల్, సనత్‌నగర్, ఎర్రగడ్డ, అబిడ్స్ సహా పలు ప్రధాన ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులన్నీ వాహనాలతో కిక్కిరిసిపోయాయి. గంటల తరబడి వాహనదారులు క్యూలలో వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొంది. ఇదే సమయంలో కొన్ని బంకుల వద్ద ‘నో స్టాక్’ బోర్డులు కనిపించడంతో ప్రజల ఆందోళన మరింత పెరిగింది.

ఈ పరిణామంపై అధికారులు స్పందించారు. పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వదంతులను నమ్మవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరానికి అవసరమైనంత ఇంధనం నిల్వలు ఉన్నాయని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. పుకార్ల కారణంగానే ఈ కృత్రిమ రద్దీ ఏర్పడిందని అధికారులు తెలిపారు.

దేశంలో ఇంధన కొరత లేకున్నా బంకుల్లో నో స్టాక్ బోర్డులు.. అసలు కారణమిదే..!

దేశంలో ఇంధన కొరత లేకున్నా, పుష్కలంగా నిల్వలు ఉన్నాసరే పెట్రోల్ బంకులు మూతపడుతున్నాయి. దేశవ్యాప్తంగా పలు నగరాల్లోని బంకుల్లో “నో స్టాక్” బోర్డులు దర్శనమిస్తున్నాయి. ఒక్కొక్కటిగా బంకులు మూతపడుతుండడం వాహనదారుల్లో భయాందోళనలు రేకెత్తిస్తోంది. దీంతో పెట్రోల్ బంకుల ముందు వాహనాలతో క్యూ కడుతున్నారు. హైదరాబాద్ లోనూ దాదాపు అన్నిచోట్లా బంకుల వద్ద భారీ క్యూలు కనిపిస్తున్నాయి. దేశంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని ఓవైపు కేంద్ర ప్రభుత్వం ప్రకటనలు గుప్పిస్తున్నా క్షేత్రస్థాయిలో బంకులు మూతపడడంతో వాహనదారులు పానిక్ అవుతున్నారు. పెట్రోల్, డీజిల్ కొనుగోలుకు బంకుల ముందు వాహనాలతో బారులు తీరుతున్నారు. అయితే, ఈ పరిస్థితికి ఆయిల్ కంపెనీలు అమలుచేస్తున్న కొత్త నిబంధనే కారణమని అధికారులు చెబుతున్నారు.

నగదు అడ్వాన్స్‌గా ఇస్తేనే ఇంధనం..

నిన్న మొన్నటి వరకు ఆయిల్ కంపెనీలు తమ రెగ్యులర్ కస్టమర్లు (బంకుల యాజమాన్యాలు, డీలర్లు) కు క్రెడిట్ సౌకర్యం కల్పించేవి. ముందుగా ఇంధనం పంపించి ఆ తర్వాత డబ్బు వసూలు చేసుకునేవి. ఇప్పటివరకు ఇండియన్ ఆయిల్, భారత్ పెట్రోలియం, హిందుస్థాన్ పెట్రోలియం వంటి సంస్థలు డీలర్లకు 3 నుంచి 5 రోజుల క్రెడిట్ సౌకర్యం కల్పించేవి. దీనివల్ల డీలర్లు ఇంధనం తెప్పించుకున్న తర్వాత డబ్బు చెల్లించే వెసులుబాటు ఉండేది. కానీ, అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరగడం, హర్మూజ్ జలసంధి వద్ద ఉద్రిక్తతల కారణంగా కంపెనీలు ఈ క్రెడిట్ విధానాన్ని రద్దు చేశాయి. ఇకపై ఇంధనం కావాలంటే డీలర్లు ముందస్తుగానే నగదు చెల్లించాలని (అడ్వాన్స్ పేమెంట్) కొత్త నిబంధన విధించాయి.

నగదు చెల్లించలేక ఆర్డర్ చేయలేకపోతున్న డీలర్లు

ఈ మార్పుతో చాలా మంది డీలర్లు ఒక్కసారిగా పెద్ద మొత్తంలో నగదు చెల్లించలేక ఇంధనం కోసం ఆర్డర్లు పెట్టలేకపోయారు. దీంతో వారి వద్ద ఉన్న నిల్వలు అయిపోగానే బంకులను మూసివేయాల్సి వచ్చింది. ఇదే సమయంలో బంకులు మూతపడుతున్నాయనే వార్త సోషల్ మీడియాలో వ్యాపించడంతో ప్రజలు ఆందోళనకు గురయ్యారు. ట్యాంకులు ఫుల్ చేసుకోవడంతో పాటు క్యాన్లలోనూ ఇంధనం నింపుకోవడానికి ఎగబడటంతో ఉన్నచోట్ల కూడా డిమాండ్ అమాంతం పెరిగి కృత్రిమ కొరత ఏర్పడింది.

డీలర్లు, ఆయిల్ కంపెనీల మధ్యే సమస్య..

ఈ విషయంపై స్పందించిన పౌరసరఫరాల శాఖ అధికారులు, రాష్ట్రంలో ఇంధన నిల్వలు పుష్కలంగా ఉన్నాయని స్పష్టం చేశారు. ఇది కేవలం డీలర్లు, కంపెనీల మధ్య చెల్లింపుల సమస్య మాత్రమేనని, ప్రజలు భయపడి ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని సూచించారు. సరఫరా త్వరలోనే సాధారణ స్థితికి వస్తుందని హామీ ఇచ్చారు.

తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ కీలక ప్రకటన

తెలంగాణలో పెట్రోల్, డీజిల్ కొరత ఉందంటూ వస్తున్న వార్తల్లో ఏమాత్రం నిజం లేదని తెలంగాణ పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. రాష్ట్రవ్యాప్తంగా ఇంధన నిల్వలు నిండుకున్నాయనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని, వినియోగదారులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఒక ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు కొన్ని చోట్ల బోర్డులు ఏర్పాటు చేశారు.

## నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమంలో
# పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట ,మార్చి 25, (వార్త వేదిక సూర్య) :** రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు ఉష్కాగుల కిరణ్ కుమార్ గౌడ్ కూతురు పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమం సాయిరాం ఫంక్షన్ హాల్ లో జరగగా ఇట్టి కార్యక్రమమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య గారు హాజరై చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం లక్ష్మాపురం సర్పంచ్ పులిపలుపుల సునీత వీరస్వామి జిల్లా నాయకుడు బద్దుల రమేష్ మాజీ కోఆప్షన్ నెంబర్ ఎండి అమీర్ యువజన విభాగం మండల అధ్యక్షుడు బత్తుల వెంకన్న ఉపసర్పంచులు నీల నరసింహ చొప్పరి నరసింహ వార్డు మెంబర్లు నల్ల సైదులు మారగోని యాదయ్య బజ్జూరి నరసింహ బద్దం గోపాల్ నాలిక నరసింహ కోయగూరి గణేష్ జోగు సత్యనారాయణ పొట్ట కృష్ణ బత్తిని నాగరాజు ఉష్కాగుల అశోక్ తరుణ్ చిత్రకంటి నాగరాజు తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఇందిరమ్మ ఇండ్లు పేదలకు వరం

**- కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**





**మహేశ్వరం, మార్చి 25, (వార్త వేదిక సూర్య) :** గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవాడికి ఇల్లు కట్టించలేదని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు,మహేశ్వరం మండలం ఎన్డీ తండా గ్రామ సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో కేఎల్ఆర్ కలిసి గృహ ప్రవేశం చేయించారు. ఈ సందర్భంగా కె ఎల్ ఆర్ మాట్లాడుతూ, డబుల్ బెడ్ రూమ్స్, ఇందిరమ్మ ఇళ్లను కాంగ్రెస్ సర్కార్ లోనే పేదలకు ఇస్తున్నామని చెప్పారు సొంత గ్రామంలో బడుగు బలహీన వర్గాలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి రూ. 5 లక్షలు ఇచ్చామని తెలిపారు, తొలి విడత ఇండ్లు అన్ని పూర్తి అయినా వని కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు సహా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని లక్ష్మారెడ్డి అన్నారు, పేద, మధ్య తరగతి ప్రజలకు రేషన్ కార్డులు, సన్నబియ్యం, ఉచిత విద్యుత్, రూ. 500 గ్యాస్ సిలెండర్, బస్సు ప్రయాణం ఇస్తున్నామని తెలిపారు, కొత్త పెన్షన్లు సహా ఇతర హామీలను దశలవారీగా అమలు చేస్తామని కిచ్చెన్నగారు హామీ ఇచ్చారు,ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారులు, అందరు కలిసి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి శుభాకాంక్షలు తెలియజేశారు, కేఎల్ఆర్ రాకతో గ్రామస్థులు, కాంగ్రెస్ శ్రేణులు, ఇళ్ల లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేసి, ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్,ఉప సర్పంచ్ సురేఖ సురేష్, వార్డ్ మెంబర్స్, రాణి భాస్కర్, చందర్, హరిలాల్, ప్రియాంక వెంకటేష్, సామ్లి గోవిందు, సాయిరాం, అంజి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల సర్పంచ్లు వార్డ్ మెంబర్స్ వివిధ గ్రామాల మాజీ సర్పంచ్లు వార్డ్ మెంబర్స్, మాజీ ఎంపిటిసిలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,

# విద్యుత్ ఆర్టీసీ బస్సులను ఆయా సంస్థకే అప్పచెప్పాలి

**- విద్యుత్ ఆర్టీసీ బస్సులను ప్రైవేటు వాళ్లకు ఇవ్వొద్దు ఆర్టీసీని పరిరక్షించాలి**

**- సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి డిమాండ్**



**యాదగిరిగుట్ట మార్చి 25 (వార్త వేదిక సూర్య ) :** కేంద్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణ పేరుతో ఆర్టీసీలో విద్యుత్తు బస్సులను ఏర్పాటు చేసి ఆర్టీసీని నిర్వీర్యం చేయాలనే కుట్రలను మానుకోవాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట బస్సు డిపో దగ్గర సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2019 ఎంవీ యాక్ట్ తీసుకొచ్చి డ్రైవర్లను బాధ్యులుగా చేస్తూ ఎక్కువ పెనాల్టీలు వేస్తూ మానసిక వేదనకు గురి చేస్తుందన్నారు. ప్రజల రవాణా సౌకర్యం కోసం ఏర్పడ్డ ఆర్టీసీని, ఆస్తులను కాజేయాలనే కుట్రతో విద్యుత్ బస్సులను ప్రైవేటు వారి ఆధీనంలోకి తీసుకురావాలని చూస్తుందన్నారు. ఆర్టీసీలో పనిచేస్తున్న సిబ్బందికి ఉద్యోగ భద్రత లేకుండా చేస్తుందని అన్నారు. సంస్థలో గత ప్రభుత్వం యూనియన్ల పై పెట్టిన ఆంక్షలను ఈ ప్రభుత్వం కూడా కొనసాగించడం ప్రజాపాలన ఎట్లా అవుతుందో చెప్పాలని అన్నారు. 2017 ఏరియర్స్ బకాయిలు, 2021, 2025 పే స్కేల్ అమలు చేయకుండా కార్మికులతో వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకొని విద్యుత్ బస్సులను ఆర్టీసీ సంస్థ ద్వారానే రాష్ట్రంలో నిర్వహించేందుకు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద్ నగరంలో కాలుష్య నియంత్రణ కోసం విద్యుత్ బస్సులు వినియోగించి పాత డీజిల్ బస్సులను జిల్లాలకు పంపించాలని తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఆర్ నరసయ్య, యాదప్ప, నూకల భాస్కర్ రెడ్డి, సీస శ్రీనివాస్, ఎస్కే షరీఫ్, ఈశ్వర్ రెడ్డి, జానయ్య, ఆర్టీసీ కార్మికులు పాల్గొన్నారు.

# వృద్ధ తల్లిదండ్రుల విషయంలో ప్రభుత్వ నిర్ణయం హర్షనీయం

**▸▸ తల్లిదండ్రులు ఫిర్యాదు చేయరు ▸▸ ప్రభుత్వం ఆలోచన చేయాలి**

**▸▸ రాపోలు నిర్మలా నరసింహా**



**రామన్నపేట,మార్చి 25 (వార్తా వేదిక సూర్య) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి శ రేవంత్ రెడ్డి తల్లిదండ్రులను వారి సంతానం నిరాదరణకు గురి చేసిన సందర్భాల్లో, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రైవేటు ఉద్యోగులు, ప్రజా ప్రజా ప్రతినిధుల వారి జీతం నుండి కొంత శాతం లేదా నిర్దిష్ట మొత్తం కట్ చేసి తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసే విధంగా బిల్లు తీసుకురావడం నిజంగా అభినందనీయమైన విషయం అని తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి రాపోలు నరసింహ అన్నారు .... ఈ నిర్ణయం వృద్ధ తల్లిదండ్రుల భద్రతకు తోడ్పడటమే కాకుండా, కుటుంబ బాధ్యతలను గుర్తు చేసే ముఖ్యమైన చర్యగా నిలుస్తుంది... ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము....అయితే వాస్తవ పరిస్థితుల్లో చాలా మంది తల్లిదండ్రులు తమ పిల్లలపై ఫిర్యాదు చేయరు.... అది తల్లిదండ్రుల గొప్పతనం... కుటుంబ పరువు, సంబంధాల మధ్య దూరం పెరగడం, మానసిక ఒత్తిడి వంటి కారణాల వల్ల వారు నిశ్శబ్దంగా బాధను భరిస్తూ కంట నీరు పెడుతున్నారు ఇది నిజం.. అని పేర్కొన్నారు., తల్లిదండ్రులు ఫిర్యాదు చేసినా చేయకపోయినా, వారి సంతానం జీతం నుండి కొంత మొత్తాన్ని నేరుగా తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేసే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలి... ఇది సాధ్యం కాకపోతే, ప్రభుత్వం స్వయంగా ఎలాంటి షరతులు లేకుండా ప్రతి వృద్ధునికి ఆసరా పెన్షన్‌ను అందించే విధానం అమలు చేయాలి.. అని డిమాండ్ చేశారు. ఇలా చేస్తే కుటుంబాల్లో అనవసరమైన వివాదాలు తగ్గి, రక్త సంబంధాల్లో గౌరవం ,, ప్రేమ నిలుస్తాయి... ఈ విషయంపై ప్రభుత్వం మరింత సమగ్రంగా ఆలోచించి సరైన నిర్ణయం తీసుకుంటుందని ఆశిస్తున్నట్లు అభిప్రాయాన్ని వెల్లడించారు.

# సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం

**▸▸ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ చిస్తి**

**(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 25 వార్త వేదిక సూర్య :** సామాజిక న్యాయమే కాంగ్రెస్ పార్టీ చేయమని అన్ని వర్గాలకు సుమోచిత న్యాయం కాంగ్రెస్ పార్టీలోనే సాధ్యమని జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎండి అవేస్ ఉర్ రెహమాన్ చిస్తి అన్నారు. ఈరోజు భువనగిరి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఆవరణలో ఇటీవల జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యవర్గానికి ఎన్నికైన వారికి మరియు నూతన కౌన్సిలర్ గా ఎన్నికైన దళిత మైనార్టీ వర్గాల ప్రతినిధులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ సమాజంలోని అన్ని వర్గాలకు సముచిత న్యాయం సామాజిక న్యాయం కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గంలో దళిత మైనార్టీ వర్గాలకు చెందిన ప్రతినిధులకు సముచిత స్థానం ఇవ్వడం స్థానిక శాసనసభ్యులు గౌరవనీయులు శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి గారికి దక్కుతుందని, దేశంలో విద్వేషపూరిత వాతావరణాన్ని నెలకొల్పుతున్నారని మతతత్వ శక్తులు కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెట్టడానికి తీవ్రంగా ప్రయత్నాలు చేస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో భారత దేశంలోని ప్రజలంతా కులాలకు మతాలకు అతీతంగా లౌకిక భావనతో పనిచేయాలని అన్నారు అనంతరం యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుగా ఎంపికైన చుక్క స్వామి జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన ఎండి మజార్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన ఎండి అబేధాలుగార్లను ఘనంగా సన్మానించడం జరిగింది. ఇటీవల కౌన్సిలర్ గా గెలుపొందిన ఎస్సీ మరియు మైనారిటీ కౌన్సిల్లోర్లను కూడ సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమం లో బట్టు రాంచంద్రయ్య,బాబు రావు, హరిప్రసాద్,మజహర్,ఆబెద్,చుక్క స్వామి,షఫీక్ అహ్మద్,బబ్లు,జహంగీర్,అక్తర్ బుర్హాన్, విగ్నేష్, బొంత నర్సింహా,ఈరపాక నర్సింహా,కొల్లూరి రాజు,పడిగేలా ప్రదీప్,షరీఫ్, ఇబ్రహీం, ముత్తు, రాషెద్,శంకర్, యాదగిరి,అశోక్,అతహర్, గోపి, ప్రకాష్,ఇజాజ్,సమీర్,అఫ్రోజ్, ఇంతియాజ్,అజర్, పప్పు, ఇస్తియాక్,యునుస్ తదితరులు పాల్గొన్నారు



# పెన్షన్ వ్యాలిడేషన్ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలి

**- నల్ల బ్యాడ్జీలతో పెన్షనర్ల భారీ నిరసన**

**- ఆర్డీవో వద్ద ప్రధానికి విజ్ఞాపన పత్రం సమర్పణ**

**కోరుట్ల, మార్చి 25,( వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన పెన్షన్ వ్యాలిడేషన్ బిల్లు చట్టంగా మారడం లక్షలాది మంది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్లకు పెనుభూతంలా మారిందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘ నాయకులు విమర్శించారు. బుధవారం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో ఆర్డిఓ కు సంఘ నాయకులు వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ చట్టం పెన్షనర్లకు ముప్పు వాటిల్లే గొడ్డలి పెట్టు లాంటి చర్య అని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ చట్టం ద్వారా పెన్షనర్లను రెండు వర్గాలుగా విభజించడం శోచనీయమని వారు పేర్కొన్నారు. 2026 జనవరి 1వ తేదీ కంటే ముందు రిటైర్డ్ అయిన ఉద్యోగులకు ఎలాంటి వేతన పెంపుదల లేకపోవడం, కరువు భత్యాన్ని కూడా నిలిపివేయడం దారుణమని మండిపడ్డారు. కేవలం వారు రిటైర్డ్ అయిన రోజున ఉన్న పెన్షన్ ను మాత్రమే చెల్లించే విధంగా నిబంధనలు రూపొందించడం పెన్షనర్ల అస్తిత్వానికే ముప్పు అని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలపాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి విజ్ఞాపన పత్రాలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు ప్రకాష్, అసోసియేటెడ్ ప్రెసిడెంట్ ఉయ్యాల నరసయ్య ,ప్రధాన కార్యదర్శి సుధాకర్, కోశాధికారి మురళి, వైస్ ప్రెసిడెంట్ భూపతి, శ్రీదేవి, కిషన్, శంకర్, రాజ గంగాధర్ ,సంఘ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.



# మహేశ్వరం కేంద్రంలో అంబేద్కర్, జగ్జీవన్‌రాం విగ్రహాలకు రక్షణ కల్పించాలని విజ్ఞప్తి



**మహేశ్వరం, మార్చి 25, (వార్త వేదిక సూర్య) :** మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఉన్న డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలకు తక్షణమే రక్షణ కల్పించాలని స్థానిక నాయకులు పోలీసులను కోరారు. ఈ మేరకు మహేశ్వరం పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. నాయకులు తెలిపిన వివరాల ప్రకారం, 1991 సంవత్సరంలో శంకుస్థాపన చేసి డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలను ఏర్పాటు చేయడం జరిగిందని, అప్పటి నుంచి ఆ ప్రాంతం "అంబేద్కర్ చౌరస్తా"గా ప్రసిద్ధి చెందిందని పేర్కొన్నారు. అయితే ఇటీవల కొంతమంది రాజకీయ దురుద్దేశ్యాలతో మహనీయుల విగ్రహాలను అవమాని ంచేలా ప్రవర్తిస్తూ, కుల, మత ఘర్షణలకు దారితీసే పరిస్థితులు సృష్టిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. శివాజీ విగ్రహాల ఏర్పాటుకు ఇతర ప్రాంతాల్లో సరైన స్థలాలు ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా అంబేద్కర్ చౌరస్తా వద్ద ఏర్పాటు చేయాలని ప్రయత్నించడం వల్ల దళితులను రెచ్చగొట్టే పరిస్థితులు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొనే ప్రమాదం ఉందని తెలిపారు. కాబట్టి డా. బీఆర్ అంబేద్కర్, డా. జగ్జీవన్‌రాం విగ్రహాలకు పోలీస్ రక్షణ కల్పించి, శాంతి భద్రతలు కాపాడాలని, అదే విధంగా ఆ ప్రదేశంలో ఇతర విగ్రహాల ఏర్పాటు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వత్తుల రఘుపతి, చిలకమర్రి నర్సింహా, హన్మగళ్ల చెంద్రయ్య, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్, ఎంఎస్పీ మండల అధ్యక్షుడు ఎర్ర కృష్ణ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి గట్టగల్లా ప్రశాంత్, బక్కని రవి మాదిగ (సీనియర్ నాయకులు), ఏలే భూషణ్, ఎస్. సంజీవ్, ఎస్. ఆనంతయ్య, డాక్టర్ జంగన్న, బి. అగమయ్య, డి. నర్సింహా, ఏలే చెన్నయ్య, పుట్లగారి చెంద్రయ్య, పెయ్యాల దేవేందర్, బహుదూర్ గూడెం మహేందర్, డి. కిరణ్, స్వర్ణగంటి ఆకాష్ రాజ్, గణేష్, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ వాల్యుడేషన్ చట్టం రద్దు చేయాలి

**మోత్కూరు, మార్చి 25 (వార్తా వేదిక సూర్య):** పెన్షన్ వాల్యుడేషన్ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేయాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బుధవారం మోత్కూరు తహశీల్దార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రిటైర్డ్ ఉద్యోగ సంఘం నాయకులు మాట్లాడుతూ పెన్షనర్లని వేతన సవరణ సంఘానికి ముందు ఒక వర్గం పాత పెన్షనర్లని,తర్వాత వారిని ఒక వర్గం కొత్త పెన్షనర్లుగా విభజించే వ్యాలిడేషన్ యాక్ట్ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందన్నారు. గత సంవత్సరం ఆర్థిక బిల్లులో ప్రవేశపెట్టి చట్టంగా మార్చుకుందని ఆ చట్టాన్ని వ్యతిరేకిస్తూ పెన్షనర్ల సంఘం గత సంవత్సరం లోనే ప్రధానమంత్రికి ఆచట్టాన్ని ఉపసంహరించు కోవాలని కోరుతూ లక్షలాదిమంది సంతకాల వినతి పత్రాలని ఇచ్చామని తెలిపారు.

కేంద్రం ప్రభుత్వం ఆచి,తూచి నిర్ణయంపై గత ఏడాది నుంచి మరొక్కసారి ఆ చట్టాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ తహసీల్దారు వినతిపత్రాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ ఉద్యోగుల సంఘ అధ్యక్షులు బి. యాదిరెడ్డి, కార్యదర్శి వల్లభాయి కోశాధికారి వీ యాదగిరి, జిల్లా ఉపాధ్యక్షులు అవిలిమల్లు, మాజీ అధ్యక్షులు ఎం ఆనందం, ఏ సత్యనారాయణ, హెచ్ చందర్ రావు, ఉపాధ్యక్షులు టి మనోహరా చారి, ఎస్ యాదగిరి లక్ష్మి, నాయకులు ఎస్ యాదగిరి,సత్తయ్య, కే యాదయ్య, జ యాదయ్య, ఎం రామయ్య తదితరులు పాల్గొన్నారు.



# ద్విచక్ర వాహనాలకు ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు చేసుకోవాలి

**మోత్కూరు, మార్చి 25 (వార్తా వేదిక సూర్య ):** ఎస్సీ కార్పొరేషన్ 2025 బి2026 సంవత్సరానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ షెడ్యూల్ కులాల చెందిన నిరుద్యోగ యువతీ, యువకులు ఏప్రిల్ 2 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో బాలాజీ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, వ్యవసాయ పరికరాలకు అర్హులైన వారందరూ ఆన్ లైన్ ద్వారా నమోదు చేసుకొని,తమ కార్యాలయంలో జిరాక్స్ కాపీలను అందించాలని కోరారు. ఈ దరఖాస్తులు చేసుకోవాలంటే కుల, ఆదాయం, ఆధార్, పాన్ కరులతో పాటు బ్యాంక్ పాస్ బుక్, 2 పాస్ ఫోటోలను జతపరచాలన్నారు.

## ముదిరాజ్ లకు ఇచ్చిన
# హామీలను అమలు చేయాలి

**- మెపా రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న ముదిరాజ్**



**మోత్కూరు, మార్చి 25 (వార్తా వేదిక సూర్య ):** ముదిరాజు లను బీసీ డీ నుండి బీసీ ఏ మార్చే అంశాన్ని ప్రభుత్వం విస్మరి ంచిందని మెపా రాష్ట్ర కార్యదర్శి దాసరి వీరన్న అన్నా రు. బుధవారం ఆయన మో త్కూరులో విలేకరులతో మా ట్లాడుతూ రాష్ట్రంలో ముదిరా జుల జనాభా అత్యధికంగా ఉన్నప్పటికీ ముదిరాజులను పాలక ప్రభుత్వాలు కేవలం ఓటు బ్యాంక్ గానే చూస్తున్నారని పేర్కొ న్నారు. ఎన్నికల ముందు ముదిరాజులను బీసీ (డీ )నుంచి బీసీ( ఏ ) లోకి మారుస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని మ ుదిరాజ్ లకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని డిమ ాండ్ చేశారు. బీసీ డి నుంచి బీసీ ఏ లోకి మార్చే వరకు ముది రాజులు చేసే పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

## యాదగిరిగుట్ట లో
# సామ నరసింహ గౌడ్ జన్మదిన వేడుకలు




**యాదగిరిగుట్ట మార్చి 25 ( వార్త వేదిక సూర్య) :** హైదరాబాద్ బడంగ్పేట్ మాజీ మున్సిపల్ చైర్మన్ సామ నరసింహ గౌడ్ పుట్టినరోజు వేడుకలు యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలను వైయస్సార్సీపి యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు టిటిడి లోకల్ అడ్వైజర్ బోర్డు మాజీ మెంబర్ వడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయంలో సామా నరసింహ గౌడ్ దంపతులతో పాటుగా వడ్లోజు వెంకటేశ్ తదితరులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొండ కింద వైకుంఠ ద్వారం వద్ద అభిమానులు, నాయకులు, కార్యకర్తలు బాణాసంచా పేల్చి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వడ్లోజు వెంకటేష్, సామా నరసింహ గౌడ్ దంపతులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించా రు. అనంతరం ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన కేకును సామ నరసింహ గౌడ్ చేతుల మీదుగా కట్ చేసి అభిమానులు, నాయకులు కార్యకర్తలకు కేకును స్వీట్స్ ను పంపిణీ చేశారు . అనంతరం సామా నరసింహ గౌడ్ వడ్లోజు వెంకటేష్ చేతుల మీదుగా అన్నదానం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున స్థానికులు, భక్తులు అన్నదాన కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ఏలాంటి రుసుములు వసూలు చేయకుండా కొండపైకి ఆటోలను అనుమతించాలి

**- ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్**

**యాదగిరిగుట్ట మార్చి 25 ( వార్త వేదిక సూర్య ) :** కొండపైకి నడిచే ఆటోలకు దేవస్థానం వారు ఎలాంటి రుసుములు వసూలు చేయకుండా కొండపైకి ఆటో నడుపుటకు యధావిధిగా అనుమతించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఇమ్రాన్ డిమాండ్ చేశారు. బుధవారం రోజున జై హనుమాన్ ఆటో యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) జనర్ బాడీ సమావేశం స్థానిక కేబీఆర్ ఫంక్షన్ హాల్లో కల్లెం సిద్ధులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు బస్సుల లో ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటోలలో ప్రయాణికులు ఎవ్వరు ఎక్కడం లేదని దీనివల్ల ఆటో డ్రైవర్లు తమ పిల్లల స్కూల్ ఫీజులు, ఇంటి కిరాయిలు, ఆటో ఇన్సూరెన్స్, కట్టలేక కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారి దుర్భరమైన జీవితాలు గడుపుతున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాకముందు ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి 12000 మరియు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టడం జరిగిందని, అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు పూర్తి అయినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడం లేదని ఆరోపించారు. సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, ఆటో డ్రైవర్లకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, వెంటనే ఆటో డ్రైవర్ల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరి ంచాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నూతనంగా ఎన్నికైన 12 వార్డు సిపిఐ కౌన్సిలర్ బబ్బురి శ్రీధర్ ను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బోలగాని సత్యనారాయణ, జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెం కృష్ణ, పెరబోయిన మహేందర్, మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి గోపగాని రాజు, కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షులు గనబోయిన వెంకటేష్ (రాణా), ఆటో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, జై హనుమాన్ ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు మన్సూర్ పాషా, అధ్యక్షుడు కల్లెం సిద్ధులు ఉపాధ్యక్షులు నర్ర నాగరాజు, తుమ్మల ఇస్తారీ, ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శీను, కోశాధికారి తంతరపల్లి పాండు, తదితర 50 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి
వార్త వేదిక సూర్య
సంపుటి : 1 సంచిక : 299
యాదాద్రి భువనగిరి
గురువారం
మార్చి 26, 2026

# ఎల్లంకి పాఠశాల విద్యార్థుల ప్రతిభ

▸ గురుకుల సెట్ కు పది మంది విద్యార్థు లు ఎంపిక



**రామన్నపేట,మార్చి 25 (వార్తా వేదిక సూర్య) :** తెలంగాణ గురుకుల సెట్ -2026 వ సంవత్సరానికి 5 వ తరగతి కి జరిగిన ప్రవేశ పరీక్షలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెల్లంకి నుండి 10 మంది విద్యార్థులు పరీక్ష రాయగా మొదటి విడత లోనే 10 కి 10 మంది విద్యార్థులు వివిధ గురుకుల పాఠశాలల్లో సీట్లు సాధించారు.ఈ విద్యార్థులను గ్రామ సర్పంచ్ ఇడెం రాధ శ్రీనివాస్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్పర్సన్ పులగం సులోచన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు.గత సంవత్సరం నుండి 4 వ తరగతి విద్యార్థులకు గురుకుల ప్రవేశ పరీక్ష ఉచిత స్టడీ మెటీరియల్ అందిస్తున్న విపంచి ఫౌండేషన్ చైర్మన్ అనుముల శ్రీనివాస్ ని , ఫౌండేషన్ ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ నకిరేకంటి సతీష్ ని, విద్యార్థుల విజయానికి కృషి చేసిన పాఠశాల ఉపాధ్యాయులు ఇట్టే సోమిరెడ్డి,ఉయ్యాల బిక్షమయ్య,దూదిగామ సువర్ణ,మందుగుల వెంకటయ్య,కొసనం మాధవి, విద్యా వాలంటీర్లు నకిరేకంటి అశ్విని,వనం రాజేశ్వరి .ను పాఠశాల ప్రధానోపాధ్యాయులు పల్లె మోహన్ రెడ్డి అభినందించారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన తహాశీల్దార్



**మోత్కూరు, మార్చి 25 (వార్తా వేదిక సూర్య ):** కేజీబీవీ నుంచి పదవ తరగతి పరీక్ష వ్రాస్తున్న విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని తహాశీల్దార్ పి.జ్యోతి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు సలహా, సూచనలు చేశారు.భోజనం బాగుందా ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వంట గది స్టోర్ రూమ్ లోని కూరగాయలను పరిశీలించి, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎస్.ఓ.సూచించారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట ఎస్.ఓ.యాదమ్మ, సి.ఆర్. టి. ఉపాధ్యాయురాలు సి.హెచ్. లక్ష్మీభాయ్ ఉన్నారు.

## ఆటో అదుపుతప్పి వ్యక్తికి గాయాలు



**వలిగొండ, మార్చి 25 ( వార్తావేదిక సూర్య)** ఆటో అదుపుతప్పివ్యక్తి కి రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి ఘటన వలిగొండ మండలం లోతుకుంట వద్ద చోటుచేసుకుంది. జాటోత్ సుమన్ 28 సంవత్సరాలు, హైదరాబాదులో ఆటో నడుపుకొని జీవనం సాగిస్తున్నారు. తన సొంత ఊరు తొర్రూరు మండలం హరిపిరాల గ్రామం అమర్స్ తండకు బుధవారం వలిగొండ నుండి ఆటో లో వెళుతుంటే లోతుకుంట వద్ద ఆటో అదుపుతప్పి కింద పడిపోయింది. తీవ్ర గాయాలు కావడంతో వలిగొండ 108 అంబులెన్స్ లో ప్రథమ చికిత్స చేసి రామన్నపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## మద్య మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం

డిఫెన్స్ డ్రైవింగ్ తో ప్రమాదాలు నివారించవచ్చు

పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య



**సూర్యాపేట బ్యూరో మార్చ్ 25 (వార్తా వేదిక సూర్య):** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా రక్షణ అంశాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం దీనిలో భాగంగా అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమం నిర్వహిస్తున్నాం అని పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య అన్నారు.బుధవారం సూర్యాపేట పట్టణ పోలీసులు ట్రాఫిక్ పోలీసులు ఆధ్వర్యంలో కొత్త బస్టాండ్ వద్ద నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పట్టణ సిఐ వెంకటయ్య వాహనదారులను ఉద్దేశించి మాట్లాడారు. మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదకరమని, నేరమని తెలిపారు. డిఫెన్స్ డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు తగ్గించవచ్చని అన్నారు. ప్రయాణ సమయంలో వాహనాలు నడిపేవారు రోడ్డుపై పరిస్థితిని అంచనా వేసి ముందుకు సాగాలని తెలిపారు. నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపిన మధ్యమధ్యలో వాహనాలు నడిపిన జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. వాహనాలు నడిపేటప్పుడు మద్యం మత్తు వల్ల ఎదుటివారి కూడా ప్రాణాపాయస్థితి ఏర్పడుతుందని సూచించారు. ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాలని పోలీసు సూచనలను పాటించాలని అన్నారు. ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం మాట్లాడుతూ పట్టణ కేంద్రంలో నిత్యం మద్యం మత్తు తనిఖీలు నిర్వహిస్తూ కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.

# కక్కిరేణిలో ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

▸ ఉన్న బడిని ఉన్నతగా ఎదగనిద్దాం ▸ దాతల కృషియే పాఠశాల అభివృద్ధికి గీటూరాయి ▸ ఆకర్షణంగా నిలిచిన సంస్కృతిక కార్యక్రమాలు







**రామన్నపేట,మార్చి 25 (వార్తా వేదిక సూర్య):** రామన్నపేట మండలం కక్కిరేణిపరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ముందుగా సరస్వతి చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఉపేందర్ జి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జిల్లా మధురవేణి సురేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు మాట్లాడుతూ ఒక్క విద్యార్థి కూడా ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులందరూ మన ఊరి బడిని మనమే పరిరక్షించుకోవాలని లక్ష్యంతో.. ఈ వార్షికోత్సవ నిర్వహిస్తున్నామని , ఉపాధ్యాయుల కృషి దాతల సహకారం తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అద్భుతమైన ఫలితాలు సాధిస్తుందని వారు పేర్కొన్నారు. ఎంఈఓ గవ్వజ్యోతి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు దొడ్డి స్వామి మాట్లాడుతూ ఒక్క పాఠశాల నుండి గురుకుల పాఠశాలకు 10 మంది అర్హత పొందడాన్ని విద్యార్థులను అభినందిస్తూ ఉపాధ్యాయులను ప్రశంసించారు. పాఠశాల నిర్వహణలో తల్లిదండ్రులు దాతల భాగస్వామ్యం అద్భుతంగా ఉందని ప్రవేట్ పాఠశాలల కంటే దీటుగా తమ పెద్దల సహకారంతో మంచి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ స్ఫూర్తివంతమైన సందేశాన్ని సమాజానికి అందిస్తున్నారని వారు తెలిపారు... అనంతరం నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలలో జానపద పల్లె పాటలతో పాటు కన్నెబోయిన లిఖిత , అంకిరెడ్డి జస్విక , వేముల అక్షతల శాస్త్రీయ నృత్య వేష ధారణ , ప్రదర్శన అద్భుతంగా సభికులను , ఆకర్షణగా నిలిచింది .సభ అనంతరం ముఖ్య అతిథులను దాతలను ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నడిగోటి పాండు ఏఏపిసి చైర్మన్ చిల్ల ప్రేమలత మురళీకృష్ణ , గ్రామ పెద్దలు పిట్టా రాంరెడ్డి కృష్ణారెడ్డి కృష్ణమాచార్యులు , సామజిక కార్యకర్త వేముల సైదులు ప్రధానోపాధ్యాయులు గణేషు కృష్ణ స్వర్ణలత గోపాల్ రెడ్డి ప్రశాంతి పాఠశాల తల్లిదండ్రులు గుండు సంధ్య ,సైదులు , అంకిరెడ్డి కావ్య వెంకట్ , చిల్ల భవాని మధు నడిగోటి సంతోష కమలాకర్ , గుండె పూరి మాధవి రాజు , తెడ్ల రాజు చిల్ల వినయ్ పాపని జయప్రకాష్ తో పాటు అధిక సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# 11వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన



**యాదగిరిగుట్ట మార్చి 24 ( వార్త వేదిక సూర్య ) :** మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డులో సీసీ రోడ్డు నిర్మాణానికి మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ చేతుల మీదుగా శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కౌన్సిలర్లు, నాయకులు, అధికారుల తో కలిసి ప్రత్యేక పూజలు చేసి శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మున్సిపా లిటీకి ప్రత్యేక నిధులు కేటాయించి యాదగిరిగుట్ట మున్సిపాలిటీ ని, రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారని ఆమె తెలిపారు. అదేవిధంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పాలనలో భాగంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని అన్నారు. 12 వార్డులలో నాణ్యమైన సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తున్నామని ఆమె తెలిపారు. అదేవిధంగా 11వ వార్డు కౌన్సిలర్ ముక్కెర్ల మల్లేష్ యాదవ్ మాట్లాడుతూ మున్సిపాలిటీలో సీసీ రోడ్లు పెద్ద ఎత్తున ఏర్పాటు చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బరిగే రమ్య రామచందర్, కౌన్సిలర్లు బూడిద మధు తదితర స్థానిక వార్డు కౌన్సిలర్లు, నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, బందారపు బిక్షపతి , గుడ్ల నరేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ లింగస్వామి మున్సిపల్ అధికారులు, సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## శ్రీరామనవమికి రాముని బండలో అన్ని ఏర్పాట్లు పూర్తి



**మోత్కూరు, మార్చి 25 (వార్త వేదిక సూర్య):** ఈ నెల 27 జరగనున్న శ్రీరామనవమి పండుగ పురస్కరించుకొని మున్సిపల్ పరిధిలోని జామచెట్లబావి కొండాపురం గ్రామాల మధ్యలో ఉన్న రామునిబండ స్వయంభు శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయానికి సున్నం, రంగులు వేసి స్వామివారి కల్యాణోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆ ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు బీసు భాషా గౌడ్, నీల యాకస్వామి లు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కళ్యాణోత్సవానికి భక్తులు,పుర ప్రముఖులు, ,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## నేడు జరిగే బొమ్మగాని ధర్మబిక్షం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**మోత్కూరు, మార్చి 25 (వార్తా వేదిక సూర్య ):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,మాజీ పార్లమెంట్ సభ్యులు,గీత పనివారాల సంఘం జాతీయ అధ్యక్షులు దివంగత బొమ్మగాని ధర్మ బిక్షం వర్ధంతి పురస్కరించుకొని ధర్మ బిక్షం విగ్రహాన్ని మోత్కూరులో ఈనెల 26న ఆవిష్కరణ జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, గీత పని వారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, మండల అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ లు అన్నారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడుతూ ఈ విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం లు పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమానికి గీత కార్మికులు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనే విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

డిసిసిబి మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

# బిఆర్ఎస్ పార్టీ లోకి బారి చేరికలు



**యాదగిరిగుట్ట మార్చి 25 ( వార్త వేదిక సూర్య ) :** పట్టణంలోని 2 వ వార్డు కు చెందిన సీనియర్ నాయకుడు మోతే నరసింహ నాయకత్వంలో సుమారుగా వంద మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి వారికి గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి సముచిత గౌరవం అందిస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ దొంగ హామీలను మోసపోయామని చాలామంది కాంగ్రెస్ తో పాటు వివిధ పార్టీల నాయకులు పార్టీలో చేరేందుకు ఉత్సాహం చూపుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరికి ఆయన పార్టీలోకి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య , పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు ముక్కెర్ల సతీష్ యాదవ్, నాయకులు బాలయ్య గౌడ్, రాజేష్ యాదవ్, నర్సింగం పురుషోత్తం, మోతే బాలు పాల్గొన్నారు

**పార్టీలో చేరిన వారు...**

మోతే నరసింహ, మోతే విజయ్, శ్రీరాములు, తూర్పాటి బాల నరసింహ, తూర్పాటి శంకర్ శంకర్, మిర్యాల నాగార్జున, కళ్యాణ్, దావీద్, సల్ల ప్రవీణ్ మోతే స్వామి, కళ్లెం మల్లేష్, పరశురాం తో కలిసి సుమారు 100 మంది చేరారు..

## ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమంలో కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి





**మహేశ్వరం, మార్చి 25, (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధిలో మైలార్ బై తండా గంగారంలో గ్రామాలలో నిరుపేదలైన అర్హులందరినీ గుర్తించి కాంగ్రెస్ ప్రభుత్వం విడుదల చేసినటువంటి ఇందిరమ్మ ఇండ్ల మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, సహకారంతో గంగారం గ్రామ పంచాయతీకి దేవేందర్ నాయక్, ఆధ్వర్యంలో విడుదల చేయడం జరిగింది, నూతనంగా నిర్మించినటువంటి ఇందిరమ్మ ఇండ్లు గృహ ప్రవేశానికి ముఖ్యఅతి థిగా మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి, హాజరై గృహప్రవేశ కార్యక్రమం చేయబడింది, మాట్లాడుతూ, గ్రామాలలో ఇందిరమ్మ ఇల్లు ఇంత అద్భుతంగా నిర్వహిస్తున్నారు, అంటే మన కాంగ్రెస్ ప్రభుత్వం సహకారంతో అని సీఎం రేవంత్ రెడ్డి,కి అలాగే మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు, గ్రామ సర్పంచ్ గ్రామస్తులు ఇందిరమ్మ అభ్యర్థులు కేఎల్ ఆర్ కు,రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కారక్రమంలో. గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్, ఉప సర్పంచ్ మహేందర్, వార్డ్ మెంబర్స్ మునావత్ రవి, ఏం లావణ్య ఎం పద్మ, ఎం ధర్మ, ఎం గోపి, ఏం భాస్కర్, ఎం శ్రీనివాస్, గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు,







Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305**, Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**